


# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 17, మార్చి 2026 16 పేజీలు


# మాస్టర్ మైండ్ ఎవరు..?

బిల్లుల వెనుక బలమైన నెట్‌వర్క్..! బల్దియాలో డీజిల్ మంటలు - పార్ట్ 2




కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డీజిల్ బిల్లుల వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. కోట్ల రూపాయల ప్రజా ధనం పక్కదారి పట్టినట్లు వినిపిస్తున్న ఆరోపణలు ఇప్పుడు "నెట్‌వర్క్" రాజకీయాల వైపు మళ్లుతున్నాయి. డీజిల్ వినియోగం పేరుతో గతంలో భారీగా బిల్లులు చెల్లించారనే విమర్శలు లేకపోలేదు. ముఖ్యంగా ఓ అధికారి ఒత్తిడి,ఓ స్థానిక నేత అండదండలు, సదరు నేతకు సన్నిహితంగా ఉన్న ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగితోనే ఈ వ్యవహారం కొనసాగిందనే వార్తలు వినిపిస్తున్నాయి.

2లో


## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయనున్న జీవన్ రెడ్డి ?






16లో





Prajavani Acknowledgement Receipt

| | |
|---|---|
| Name | :M. Laxman |
| Mobile No. | : 8106607260 |
| Address | :jammikunta,jammikunta,jammikunta |
| Village | :KORAPALLI |
| Mandal | :JAMMIKUNTA |
| Grievance Subject | :Requests |

Your Grievance is Registered vide Registration no.KA064/E/2026/00004 On 16/03/2026 Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to PD HOUSING



## అడ్డంగా దొరికిపోయిన సూపరిండెంట్

# ఫైల్ క్లియరెన్స్‌కు లంచం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కాంట్రాక్టర్లకు బిల్లులు, ఉద్యోగుల బత్యాలకు సంబంధించి క్లియరెన్స్ ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేసి ఆస్తులు కూడ పెట్టిన ప్రభుత్వ అధికారిని అవినీతి నిరోధక శాఖ అధికారులు కటకటాల వెనక్కు నెట్టారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ వర్క్స్ అండ్ అకౌంట్ జెడి కార్యాలయంలో సూపరిండెంట్ గా పనిచేస్తున్న ఈగల మధుసూదన్ శాఖ పరమైన పనుల కోసం మామూలు తీసుకున్నట్లు ఏసీబీ అధికారుల విచారణలో తేలింది.

2లో

## మావోయిస్టు మాజీల కదలికలపై.. హుజురాబాద్ డివిజన్‌లో ఎన్ఐఏ, ఎస్‌బి పోలీసుల

# ఆరా..?

2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: దేశంలోని అనేక రాష్ట్రాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో నిషేధిత మావోయిస్టు పార్టీ నేతలు ప్రభుత్వానికి దాదాపుగా లొంగుబాటు పర్వం పూర్తికావస్తున్న తరుణంలో చాలా సంవత్సరాల క్రితంగా మావోయిస్టు పార్టీలో ఏళ్లతరబడి పనిచేసి, అరెస్టై జైళ్లలో ఉండి బేయిల్‌పై వచ్చినవారు జనజీవన స్రవంతిలో కలిసి బ్రతుకుతూ జీవిస్తున్న వారిపై రాష్ట్రంలో కొద్ది రోజులుగా వారి కదిలకలపై రాష్ట్ర పోలీస్ యంత్రాంగం నిఘా వేసి ఆరా తీస్తున్నప్పటికి ఇటీవల కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాలకు చెందిన సుమారు 230మంది మాజీ మావోయిస్టులకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), ఇటీవల వరికి నోటిసులు జారీ చేసింది. దీనితో రెండు జిల్లాల మాజీ మావోయిస్టులు ఒక్కసారిగా ఉలిక్కపడ్డారు. గత సంవత్సరం ఆక్టోబర్ 18న మావోయిస్టు ఆగ్రనేతలు రాంచంద్రరెడ్డి, కడారి సత్యనారయణ రెడ్డి సభను నారాయాపూర్ సంస్మరణ సభ పేరిట కోహెడలో నిర్వహించారు. ఈ సభకు కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని హుజురాబాద్, సైదాపూర్, వంగర, ముల్కనూర్, మాణిక్యపూర్, భీందేవరపల్లి, ఆకునూరు, ఘన్‌పూర్‌తో పాటు కమలాపూర్, టేకుమట్ల, పర్కాల, వెంకటాపూర్, ధర్మసాగర్, వేలేరు ప్రాంతాలకు చెందిన మాజీ మావోయిస్టులు అధిక శాతం ఈ సంస్మరణ సభలో పాల్గొన్నట్లు పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు ఆధారాలతో సేకరించాయి.

# కబ్జాపై కదిలిన యంత్రాంగం

కుమ్మరి కుంటలో సర్వే చేసిన అధికారులు

వార్త కథనానికి స్పందన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: సాగునీరు అందించే కుంట పై కబ్జాదారుల కన్ను పడింది. మండలంలోని కొలనూరు గ్రామంలో కుమ్మరి కుంటను కొందరు అక్రమదారులు ఆక్రమించుకోగా, వారి చెర నుండి విడిపించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ లు సంయుక్తంగా సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేశారు. "కబ్జా కోరల్లో కుంట " అని కథనం ఆదివారం వార్త జిల్లా సంచికలో ప్రచురితం కావడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశాల మేరకు అధికారులు కబ్జాకు గురైన కుమ్మరి కుంటలో సోమవారం సర్వే చేపట్టారు.



2లో

# మాస్టర్ మైండ్ ఎవరు..?

### బిల్లుల వెనుక బలమైన నెట్‌వర్క్..!

### బల్దియాలో డీజిల్ మంటలు – పార్ట్ 2

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డీజిల్ బిల్లుల వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. కోట్ల రూపాయల ప్రజా ధనం పక్కదారి పట్టినట్లు వినిపిస్తున్న ఆరోపణలు ఇప్పుడు “నెట్‌వర్క్“ రాజకీయాల వైపు మళ్లుతున్నాయి. డీజిల్ వినియోగం పేరుతో గతంలో భారీగా బిల్లులు చెల్లించారనే విమర్శలు లేకపోలేదు. ముఖ్యంగా ఓ అధికారి ఒత్తిడి,ఓ స్థానిక నేత అండదండలు, సదరు నేతకు సన్నిహితంగా ఉన్న ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగితోనే ఈ వ్యవహారం కొనసాగిందనే వార్తలు వినిపిస్తున్నాయి.

### బిల్లుల క్లియర్‌లో “ప్రెజర్ పాలిటిక్స్“..?

కార్పొరేషన్‌లో డీజిల్ కొనుగోలు, బిల్లుల క్లియరెన్స్ ప్రక్రియ సాధారణంగా అనేక దశల్లో జరుగుతుంది. వాహనాల వినియోగానికి సంబంధించిన లాగ్ బుక్స్ ఆధారంగా డీజిల్ వినియోగం లెక్కలు సిద్ధం చేసి బిల్లులు సమర్పించాల్సి ఉంటుంది. కానీ ఈ ప్రక్రియలో కొందరు రాజకీయ నాయకులు, అధికారుల నుంచి అసాధారణమైన ఒత్తిళ్లు వచ్చాయని కార్పొరేషన్ వర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రత్యేకంగా ఓ విభాగానికి చెందిన అధికారి, కొన్ని బిల్లులను త్వరగా క్లియర్ చేయాలని సిబ్బందిపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఆ బిల్లులలో కొన్ని భారీ మొత్తాలకు సంబంధించినవిగా ఉండటమే కాకుండా,వాటి వెనుక సరైన రికార్డులు కూడా లేవనే చర్చా జరుగుతుంది..

### డీజిల్ బంక్‌తో “మాయాజాలం“...?

డీజిల్ సరఫరా చేసే ఓ పెట్రోల్ బంక్‌తో కార్పొరేషన్‌కు ప్రత్యేకంగా ఒప్పందం ఉండే అవకాశం ఉందని సమాచారం. అయితే ఈ బంక్ ద్వారా సరఫరా అయినట్లు చూపిస్తున్న డీజిల్ బిల్లులు,వాస్తవ వినియోగంతో సరిపోవడం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని బిల్లులు ఒకే రోజున భారీ మొత్తాల్లో నమోదు కావడం, వాహనాల వినియోగం మాత్రం సాధారణంగానే ఉండటం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇదంతా ఒకే




చోట కూర్చుని రూపొందించిన బిల్లుల మాయాజాలమా అనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. కొందరు డ్రైవర్లు తమకు తెలియకుండానే వాహనాల వినియోగం పేరుతో ఎక్కువ డీజిల్ లెక్కలు చూపించారని ఆరోపణలు చేస్తున్నారు. ఈ వ్యవహారం సమగ్ర దర్యాప్తు జరిపితే మాత్రమే వాస్తవ లెక్కలు బయటపడే అవకాశం ఉందని మున్సిపల్ కార్పొరేషన్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

### ఆ ఫైళ్లపై గోప్యత ఎందుకు...?

ఈ స్కామ్ బయటపడకుండా ఉండేందుకు గత కొంతకాలంగా పాత ఫైళ్లను అధికారులు దాచిపెడుతున్నట్లు విశ్వసనీ యగత ఐదు సంవత్సరాలకు సంబంధించిన డీజిల్ బిల్లులు, వాహనాల వినియోగ వివరాలు బయటకు ఇవ్వడంలో కొందరు అధికారులు ఆసక్తి చూపడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

### అసలు “మాస్టర్ మైండ్“ ఎవరు..?

డీజిల్ బిల్లుల గోల్ మాల్ వ్యవహారంలో ఒక అధికారి పాత్రపై పెద్దఎత్తున అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయనే ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అతనికి స్థానిక ప్రజాప్రతినిధి అండ గా నిలిచారనే చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి విచారణ జరిపితే కార్పొరేషన్‌లోని మరికొంత మంది అధికారుల పాత్ర కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో తెర వెనుక ఉన్న “ఆ అధికారి“ ఎవరు.. అదేవిధంగా “ప్రభావశీల నేత“ ఎవరు...కోట్ల రూపాయల ప్రజా ధనం ఎవరి జేబుల్లోకి చేరింది... మరిన్ని సంచలన వివరాల కోసం.. రేపటి “ప్రభాతవార్త“ సంచిక చదవాల్సిందే మరి.

## హనుమాన్ మాలధారులకు "నో ఎంట్రీ"

### దీక్షలో ఉన్న విద్యార్థులను అనుమతించని ప్రైవేట్ పాఠశాల

### స్కూల్ ఎదుట ధర్నాకు దిగిన స్వాములు, బిజెపి శ్రేణులు

### స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ ఫిర్యాదు

**మెట్‌పల్లి టౌన్ ప్రభాతవార్త :** హనుమాన్ మాల వేసుకున్న విద్యార్థులను పాఠశాలకు అనుమతించకపోవడంతో జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ లో వివాదం చెలరేగింది. హనుమాన్ దీక్షలో ఉన్న విద్యార్థులు మాలలు ధరించి పాఠశాలకు రావడంపై పాఠశాల యాజమాన్యం అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. పట్టణానికి చెందిన కొంతమంది విద్యార్థులు హనుమాన్ దీక్షలో భాగంగా మాలలు ధరించి పాఠశాలకు వచ్చారు. అయితే పాఠశాల యాజమాన్యం వారిని స్కూల్ కు రాకుండా అడ్డుకున్నట్లు విద్యార్థులు తెలిపారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తెలుపడంతో దీంతో సమాచారం అందుకు న్నఅంజన్న స్వాములు బీజేపీ కౌన్సిలర్లు కార్యకర్తలు హిందూ సంఘాలు పెద్ద ఎత్తున స్కూల్ ఎదుట ఆందోళన కు దిగారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ హనుమాన్ మాలధారులు కూడా చదువుకునే హక్కు కలిగి ఉన్నారని, దీక్షలో ఉన్న కారణంగా వారిని పాఠశాలలోకి అనుమతించకపోవడం సరైన చర్య కాదని అన్నారు. ఈ ఘటనపై పాఠశాల యాజమాన్యం తమ నిర్ణయాన్ని పునర్విచారించాలని వారు కోరుతున్నారు. సమస్యను పరిష్కరించేందుకు అవసరమైతే ఉన్నతాధికారులను కూడా సంప్రదిస్తామని తల్లిదండ్రులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు స్కూలుకు చేరుకొని అంజన్న స్వాములతో, బిజెపి కౌన్సిలర్లతో మాట్లాడి సమస్యపై స్కూల్ యాజమాన్యం



తో మాట్లాడతామన్నారు. ప్రస్తుతం ఈ ఘటన మెట్‌పల్లి పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఆర్డీవో కు ఫిర్యాదు చేసిన విశ్వహిందూ పరిషత్ పట్టణంలోని నిఖిల్ భరత్ హై స్కూల్ అంజన్న మాల ధరించిన విద్యార్థులను అనుమతించకపోవడంతో నిఖిల్ భారత హైస్కూల్ పై చర్యలు తీసుకోవాలని మెట్ పల్లి ఆర్డీవోకు సోమవారం ఫిర్యాదు చేశారు తక్షణమే స్కూల్ పై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. పాఠశాల అనుమతులు రద్దు చేయాలి : బిజెపి బీజేవైఎం డిమాండ్ అంజన్న స్వాములను పాఠశాలకు అనుమతించక పోవడంతో సమాచారం అందుకున్న బిజెపి బీజేవైఎం కార్యకర్తలు పాఠశాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన దిగారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ధోనికిల నవీన్ మాట్లాడుతూ హిందుత్వంపై విషం చిముతున్న కరస్పాండెంట్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలకు స్కూల్ యాజమాన్యం పాల్పడితే తక్షణమే పాఠశాల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



## ఫైల్ క్లియరెన్స్‌కు లంచం

### అడ్డంగా దొరికిపోయిన సూపరిండెంట్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కాంట్రాక్టర్లకు బిల్లులు, ఉద్యోగుల బత్యాలకు సంబంధించి క్లియరెన్స్ ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేసి ఆస్తులు కూడ పెట్టిన ప్రభుత్వ అధికారిని అవినీతి నిరోధక శాఖ అధికారులు కటకటాల వెనక్కు నెట్టారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ వర్క్స్ అండ్ అకౌంట్ జెడి కార్యాలయంలో సూపరిండెంట్ గా పనిచేస్తున్న ఈగల మధుసూదన్ శాఖ పరమైన పనుల కోసం మామూలు తీసుకున్నట్లు ఏసీబీ అధికారుల విచారణలో తేలింది. 2022 23 మధ్యకాలంలో మధుసూదన్ శాఖ పరమైన సేవల కోసం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించారు. మధుసూదన్ లంచంగా తీసుకునే డబ్బుల కోసం ప్రత్యేకంగా భద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ఖాతాను ఉపయోగించినట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు సుమారు 14 లక్షల 77 వేల నగదు లావాదేవీలు నిర్వహించినట్లు గుర్తించారు. పెండింగ్లో ఉన్న ఫైళ్లను అప్రూవల్ చేసేందుకు అవినీతికి పాల్పడినట్లు ఆధారాలతో సహా సేకరించిన ఏసీబీ అధికారులు సోమవారం అదుపులోకి తీసుకొని కరీంనగర్ ఏసీబీ స్పెషల్ కోర్టులో హాజరు పరిచారు.

## కబ్జాపై కదిలిన యంత్రాంగం

### కుమ్మరి కుంటలో సర్వే చేసిన అధికారులు

### వార్త కథనానికి స్పందన

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** సాగునీరు అందించే కుంట పై కబ్జాదారుల కన్ను పడింది. మండలంలోని కొలనూరు గ్రామంలో కుమ్మరి కుంటను కొందరు అక్రమదారులు ఆక్రమించుకోగా, వారి చెర నుండి విడిపించేందుకు రెవెన్యూ,ఇరిగేషన్ శాఖ లు సంయుక్తంగా సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేశారు. “కబ్జా కోరల్లో కుంట “ అని కథనం ఆదివారం వార్త జిల్లా సంచికలో ప్రచురితం కావడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశాల మేరకు అధికారులు కబ్జాకు గురైన కుమ్మరి కుంటలో సోమవారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కుమ్మరి కుంట విస్తీర్ణం ప్రకారం సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయడం జరిగిందని, పూర్తి నివేదిక జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని, ఆదేశాలు వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విచారణలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, ఇరిగేషన్ శాఖ ఏఈ సాగర్, రెవెన్యూ సర్వేయర్ శృతిలు ఉన్నారు.



## మావోయిస్టు మాజీల కదలికలపై.. హుజురాబాద్ డివిజన్‌లో ఎన్ఐఏ, ఎస్‌బి పోలీసుల ఆరా..?

ఇందులో సుమారు 230మంది పై చిలుకు మాజీ మావోయిస్టులకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) నోటీసులు జారీ చేసింది. ఈ సభలో గాదె ఈన్నయ్యతో పాటు మరికొందరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వివాదస్పద వ్యాఖ్యలు చేయడంతో వారిలో కొందరిపై దేశద్రోహం కేసు నమోదైన విషయం విధితమే. ఈ సంఘటనను ఆధారంగా చేసుకుని ఈ సంస్మరణ సభలో పాల్గొన్న మరికొంత మంది మాజీ మావోయిస్టులకు ఎన్ఐఏ ఈ నెల 25వ తేదిన హైద్రాబాద్‌లోని కానామెంట్ ఎన్ఐఏ బ్రాంచ్ కార్యాలయంలో హాజరుకావాలని, వీలు కానీ పక్షంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లలో హాజరై సమగ్ర వివరాణ ఇవ్వాలని సూచించారు. ఎన్ఐఏ డిస్పిపి రాహుల్ తేజ ద్వారా బిఎన్ఎస్ఎస్ 179, సిఆర్పిసి 160 సెక్షన్‌ల కింద నోటీసులు జారీ అయ్యాయి. ఈ సంస్మరణ సభకు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, సోని సోరి, మదన కుమరస్వామి, పినకపాని లక్ష్మారెడ్డి, సురేష్‌కుమార్, సంధ్య, ఆజాద్, పెంటయ్య, రవీందర్, మహ్మద్ హుస్సేన్‌లతో పాటు మరో కొందమంది హాజరైనట్లు పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

### మాజీలు తిరిగి మడమ తిప్పకుండా... జనజీవన స్రవంతిలో.. వారికి బాటలు..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ –1, కగార్ –2లో బాగంగా అనేక రాష్ట్రాలలోని జిల్లాలలో మావోయిస్టు ప్రాంతాలను జల్లెడ పట్టడంతో ఎదురుకాల్పుల్లో అసువులు బాసిన వారు పోగా, మిగిలిన కేంద్ర, రాష్ట్ర కమిటీల నాయకులతోపాటు కింది స్థాయి క్యాడర్, అన్ని స్థాయిల వారు పలు రాష్ట్రాలలో ప్రభుత్వాల ముందు, పోలీసుల ముందు లొంగిపోయారు. ఈ విషయంలో దాదాపుగా లొంగుబాటు పర్వం చివరి అంకానికి చేరుకుంది. పట్టుముని 15రోజులు గడువు కూడా లేకపోవడంతో ఇటీవల లొంగిపోయిన కేంద్ర కమిటీ నాయకులు తిప్పరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, తాను పోలీసుల ముందు లొంగిపోలేదని, ఒక ప్రాంతంనుండి మరో ప్రాంతానికి వెళ్తున్న క్రమంలో పోలీసులు అరెస్టు చేసారని ఆయన వెల్లడించడం రాష్ట్రంలో చర్చానీయంశంగా మారింది. ఇప్పుడు ప్రస్తుత పరిస్థితులలో బులెట్ ద్వారా రాజ్యాధికారం రాదని, బ్యాలెట్ ద్వారానే రాజ్యాధికారం కోసం తాము ముందుకు సాగుతామని.. ఇప్పుడు ప్రభుత్వం మావోయిస్టు పార్టీపై నిషేదం ఎత్తివేయాలని.. మావోయిస్టు పార్టీని రాజకీయ పార్టీగా గుర్తించాలన్న ఆయన మాటలకు ఒక్కసారిగా పాలకప్రభుత్వాలు, పోలీస్ యంత్రాంగం దీర్ఘకాలోచనలో పడిపోయింది. మావోయిస్టు పార్టీ ఎప్పుడు అంతరించిపోదని, సజీవంగానే ఉంటుందన్న మాటలు అనేక కోణాలకు దారులు తీస్తున్నాయి. దీనితో కేంద్రంతో పాటు పలు రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టుల సంఖ్యగా అతి స్వల్పంగానే ఉందని పోలీస్ ఇంటలిజన్స్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇంక మావోయిస్టు పార్టీలో అగ్రనేతలు ఒకరిద్దరు లొంగిపోవల్సి ఉంది. ఇది ఇలా ఉండగా ఇటీవల మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకులు దేవ్‌జీ మాట్లాడిన మాటలకు అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం ఒక్కసారిగా జనజీవన స్రవంతిలో కలిసి జీవిస్తున్న మాజీ మావోయిస్టులపై దృష్టి సారించింది. వారు ఏం చేస్తున్నారో..? ఏం పని చేసుకుని జీవిస్తున్నారు..? వారి కదలికలు, వారు లొంగిపోయిన సమయంలో ప్రభుత్వం జీవినోపాది కల్పించిందా..? లేదా ప్రస్తుతం వారి స్థితిగతులు ఏంటి.. వారికి భార్య, పిల్లలు, కుటుంబాలు నివాసాలు ఉన్నాయా..? లేవా..? అన్న అంశాలను పోలీసులు పరిగణలోకి తీసుకుని వారి జీవన స్థితిగతులను మెరుగుపర్చడానికి సమాలోచనలు చేస్తున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ సమాచారం. మాజీ మావోయిస్టులను మరికొంత కాలం వరకైన.. ఏవరైన తిరిగి విప్లవం వైపు ప్రేరేపించిన కలలో సైతం అటు వైపు మడమ తిప్పకుండా జనజీవనంలో కలిసి బ్రతికే విధంగా వారిపై ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం దృష్టి సారించినట్లు తెలియవచ్చింది.

# శ్రీ సీతారామచంద్రస్వామి హుండీ ఆదాయం రూ3,85,202...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం హుండీ ఆదాయం సోమవారం లెక్కించగా రూ 3,85,202 సమకూరినట్లు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు,ఆలయ ఈవో కందుల



సుధాకర్ తెలిపారు. 692025 నుండి నేటి వరకు1632026 వరకు ఆరు నెలల 10 రోజులకు గాను ఈ ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ డివిజన్ పరిశీలకులు పి సత్యనారాయణ పర్యవేక్షణలో ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఆలయ ఈవో కందుల సుధాకర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్, కిరణ్, చిరంజీవి, రామ్ రెడ్డి, నగేష్, గోపాల్ రెడ్డి, కిషన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, రాజేందర్, నారాయణరెడ్డి, ఆలయ అర్చకులు శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్ కుమార్ శర్మ, సిబ్బంది మల్లారెడ్డి, సురేందర్ రావు, ప్రవీణ్, రమేష్, రాజేందర్, రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంస్థ ద్వారా 202526 ఆర్థిక సంవత్సరానికి గాను వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రాయితీ రుణాల కోసం అర్హులైన ఎస్సీ యువతీ యువకుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 17, 2026 నుండి మార్చి 24, 2026 వరకు. దరఖాస్తు చేసుకోవచ్చని,గ్రామీణ ప్రాంతాల వారికి 1,50,000 రూపాయలు,పట్టణ ప్రాంతాల వారికి 2,00,000 రూపాయల లోపు ఆదాయం ఉండాలని.నాన్‌అగ్రికల్చర్ పథకాలకు 2150 ఏళ్లు, అగ్రికల్చర్ పథకాలకు 2160 ఏళ్లు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కోసం 1845 ఏళ్లు ఉండాలన్నారు.గత ఐదేళ్లలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు ఈ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులుగా ప్రకటించారు.దరఖాస్తుదారులు కుల,ఆదాయ,నివాస ధృవీకరణ పత్రాలు,ఆధార్ కార్డు,రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో పాటు పథకాన్ని బట్టి పట్టాదారు పాస్ పుస్తకం, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను జత చేసి.అర్హులైన అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, సదరు దరఖాస్తు హార్డ్ కాపీలను మార్చి 24వ తేదీ లోపు!!జగిత్యాలలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో నేరుగా సమర్పించాలిని. నిర్ణీత గడువులోగా హార్డ్ కాపీలు సమర్పించని వారి దరఖాస్తులను ఎంపిక ప్రక్రియలోకి తీసుకోబడవని అధికారులు స్పష్టం చేశారు. జిల్లాలోని ఎస్సీ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపికల షెడ్యూల్ విడుదల

## జిల్లా క్రీడా అధికారి డా. కె. రవి కుమార్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు,జిల్లా కలెక్టర్ అనుమతితో 202627 విద్యా సంవత్సరానికి హకీంపేట,కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్స్‌లో!!4వ తరగతి!!ప్రవేశాల కోసం ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి!!డా. కె. రవి కుమార్!!ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 13 నుండి మార్చి 17, 2026 వరకు ప్రతి మండల కేంద్రంలో నిర్వహించనున్నారు.గతంలో ప్రకటించిన మార్చి 28కి బదులుగా,మార్చి 31, 2026 !!ఉదయం 9 గంటల నుండి జగిత్యాలలోని!!స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించనున్నారు.ఏప్రిల్ 28, 2026న హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ఫైనల్ ఎంపికలు జరగనున్నాయి.విద్యార్థులు!!01.09.2017 నుండి 31.08.2018!!మధ్య జన్మించి ఉండాలిని.ఆధార్ కార్డు,ప్రస్తుత పాఠశాల నుండి బోనఫైడ్ సర్టిఫికేట్,పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం,3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్,5 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలుతాజా కుల ధృవీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు,అర్హత కలిగిన జగిత్యాల జిల్లా విద్యార్థులు మరిన్ని వివరాల కోసం సంబంధిత మండల విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులు లేదా వ్యాయామ ఉపాధ్యాయులను సంప్రదించాలని డా. రవి కుమార్ సూచించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ రాము.....

## ఆడబిడ్డ పెళ్లికి కానుక రూ10,000 అందచేత...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట పట్టణంలోని.9వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ పొనగంటి రాము స్వప్న సోమవారం స్వాతి గార్డెన్ లో పొనగంటి మోనిక



శ్రీనివాస్ ల వివాహం జరగగా పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారి చేతుల మీదుగా. వివాహం చేసుకున్న నూతన దంపతులకు గత మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెళ్లి కానుకగా పదివేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి విష్ణువర్ధన్.కొలుగూరి సురేష్. మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల కొరత బారులు తీరిన వినియోగదారులు..

## గ్యాస్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలి..

*కమలాపూర్: ప్రభాతవార్త.*

కమలాపూర్ మండలంలో గ్యాస్ సిలిండర్ ల, కొరతతో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఎదుట క్యూ లైన్ లో వినియోగదారులు బారులు తీరారు.హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఎదుట వంట గ్యాస్ సిలిండర్ల కోసం గ్యాస్ వినియోగదారులు బారులు తీరారు.గత కొన్ని రోజులుగా కమలాపూర్ మండలంలో గ్యాస్ సిలిండర్ ల కొరత తలెత్తడంతో, మూడు రోజులకు ఒకసారి ఒక గ్యాస్ సిలిండర్ల లోడ్ రావడంతో, గ్యాస్ వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం ఒక గ్యాస్ సిలిండర్ల లోడ్ రావడంతో మండలం లోని గ్యాస్ వినియోగదారులు వంట గ్యాస్ సిలిండర్ల కోసం ఒక్కసారిగా అధిక సంఖ్యలో క్యూ లైన్ లో బారులు తీరారు. గ్యాస్ సిలిండర్ కోసం గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడిన గ్యాస్ సిలిండర్ దొరుకుతుందా లేదా అని ఆవేదన చెందారు. గతంలో మునుపెన్నడులేని ఈ సమస్య గత కొన్ని రోజులుగా తలెత్తడంతో ఈ సమస్య వలన గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే గ్యాస్ సిలిండర్ల కొరత లేకుండా చేయాలని అధికారులను, గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు. గ్యాస్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచి, వినియోగదారులకు సజావుగా సేవలు అందించాలని గ్యాస్ ఏజెన్సీ సిబ్బందిని కోరుతున్నారు.



# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

## ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ

*జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:*

ఉద్యోగులకు సీపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్, ప్రధాన కార్యదర్శి ఖాదర్ బిన్ హాసన్,సమావేశంలో జగిత్యాల జిల్లా ఉద్యోగుల సమస్యలను అరుణ ప్రస్తావించారు.ఈ సందర్బంగా అరుణ మాట్లాడుతూ పిఆర్సీ, కరువు భత్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.పెద్ద సంఖ్యలో ఉద్యోగ ఖాళీలతో ప్రస్తుతం పనిచేస్తున్న వారిపై పని భారం పడుతున్నందున ఖాళీగా ఉన్న నాల్గవ తరగతి ఉద్యోగాలను భర్తీ చేయాలనీ అరుణ కోరారు.ఉద్యోగుల కోసం కేంద్ర సంఘం తీసుకుంటున్న నిర్ణయాలను అరుణ ప్రశంశించారు.సమావేశంలో జిల్లా కార్యదర్శి నారాయణ, కోశాధికారి సతీష్ కుమార్, టౌన్ కార్యదర్శి భాగ్య, రాజేశం, సభ్యులు పాల్గొన్నారు.




# రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి....

## .రైలు కింద పడి వ్యక్తుల వలస మరణాలు...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

సోమవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి (50) జమ్మికుంట రైల్వే ఫ్లైఓవర్ వద్ద రైలు పట్టాలు దాటుచుండగా ప్రమాదవశత్తుగా రాజధాని ఎక్స్‌ప్రెస్ డీకొని మృతి చెందాడు. ఈ మధ్యకాలంలో రైలు కిందపడి వ్యక్తుల వలస మరణాలు జరుగుచున్నాయి. మృతి చెందిన వ్యక్తి తల ముఖం పూర్తిగా పగిలి నుజ్జు నుజ్జు అయినందున గుర్తుపట్టుటకు వీలులేకుండా ఉన్నది.మృతుడు లేత ఆరంజ్ షర్ట్, బ్లూ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. అతని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు గాని వస్తువులు గాని లేవు. శవాన్ని ప్రభుత్వ హాస్పిటల్ జమ్మికుంట మార్చరీలో భద్రపరిచినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

# వృద్ధుని ఆత్మహత్య...

*వీణ వంక,ప్రభాత వార్త:*

వీణ వంక మండలం నర్సింగ పూర్ గ్రామానికి చెందిన గిరవేన రాజయ్య (80)అనే వృద్ధుడు సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో తన స్వగృహంలో ఉరేసుకొని ఆత్మ హత్య పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు.ఎస్సై ఆవుల తిరుపతి కథనం ప్రకారం గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడు తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపి నట్లు తెలిపారు.ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై తెలిపారు

# పంజా విసురుతున్న పులి.....

**శనివారం రాత్రి ఒక ఆవు పై దాడి....**

**మరుసటి రోజు ఆదివారం మరో చూడి ఆవును చంపితిన్న పెద్ద పులి.... వరుస దాడులతో**

**భయం గుప్పిట్లో తండావాసులు..**

**రెండు రోజులుగా మండలంలోనే సంచరించడంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు..**

**అటవీ పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

**జిల్లా అటవీశాఖ అధికారి రవి ప్రసాద**


*కొడిమ్యాల, ప్రభాతవార్త:*

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో పెద్దపులి సంచారం అటవీ పరిసర గ్రామాల ప్రజలను భయాందోళనకు గురిచేస్తుంది శనివారం రోజున మండలంలోని గంగారం తండా గ్రామంలోని మాంగ్య నాయక్ ప్రాంతంలో తేజవత్ నరహరికి చెందిన ఆవును పెద్దపులి చంపితిన్నది. ఈ సంఘటన స్థలాన్ని పరిశీలించిన అటవీశాఖ అధికారులు పెద్దపులి దాడిలో చనిపోయిందని నిర్ధారణ చేశారు. ఈ సంఘటన మరువక ముందే మరుసటి రోజు ఆదివారం రోజున రాత్రి అదే ప్రాంతానికి సమీపంలో తేజావత్ గౌరి మోతీలాల్ కు చెందిన మరొక చూడి ఆవు పైన దాడి చేసి చంపి తినడంతో గ్రామంలో ప్రజలు భయం గుప్పెట్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సంబంధిత అటవీశాఖ అధికారులు జిల్లా అటవీశాఖ అధికారి రవి ప్రసాద్, రేంజ్ ఆఫీసర్ గులాం మొయినుద్దీన్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ముషీర్ అహ్మద్, కొడిమ్యాల ఎస్ఐ సందీప్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దాడి చేసిన ప్రాంతంలో పులి పాదముద్రలు సేకరించి పులి సంచరించే ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఆదివారం రాత్రి తేజావత్ గౌరీ మోతిలాల్ కు చెందిన ఆవు మరణించడంతో వారికి జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్ సోమవారం రోజున సంఘటన స్థలాన్ని పరిశీలించి ఐదువేల రూపాయల పరిహారాన్ని అందించారు. ఈ అటవీ ప్రాంతం కొడిమ్యాల రేంజ్ పరిధిలో కొడిమ్యాల మండలంలోని సూరంపేట, కొండాపూర్, బొల్లెం చెరువు, దమ్మయ్యపేట, పోతారం, శనివారం పేట అటవీ పరిసర ప్రాంతాలు ఉండగా నూతనంగా ఏర్పాటు అయిన భీమారం మండలంలోని గోవిందారం, మోత్కురావుపేట, కథలాపూర్ మండలంలోని పలు గ్రామాలు అటవీ ప్రాంతాలను అనుకొని ఉన్నాయి. అంతేకాకుండా వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి, రుద్రంగి మండలాల్లో వేములవాడ మండలంలోని ఫాజుల్ నగర్, నూకలమర్రి గ్రామాల వరకు ఈ అటవీ ప్రాంతం విస్తరించి ఉండటంతో ఏ ప్రాంతంలో పులి సంచరించి



పశువుల పై దాడి చేస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని..కాబట్టి సంబంధిత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ పాడి పశువులను కాపాడుకుని అదేవిధంగా రాత్రి సమయంలో పంట పొలాలకు వెళ్ళకూడదని కొడిమ్యాల రేంజ్ ఆఫీసర్ గులాం మొయినుద్దీన్ సూచించారు.

కోరుట్ల వార్త



# ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ నిరసన

భీమారం, ప్రభాతవార్త:



రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, గత రెండున్నర ఏళ్లుగా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ భీమారం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు నాగం శివకుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నేళ్లవుతున్నా సామాన్య ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరలేదని విమర్శించారు. నిరుద్యోగులు, రైతులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తహసీల్దార్ రవికిరణ్ జగిత్యాల ప్రజావాణి కార్యక్రమానికి వెళ్లడంతో, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వరలక్షి     ్మకి బీజేపీ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. భీమారం మండలంలోని పలు గ్రామాల్లో రైతులు పంట మార్పిడి విధానంలో భాగంగా సాగు చేసిన యాసంగి మొక్కజొన్న పంటకు సరైన మార్కెట్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మద్దతు ధర కల్పించి రైతుల నుంచి నేరుగా పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరగని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, సర్పంచ్ నివేదిత మనోజ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రాము, లింగం గౌడ్, ఉపాధ్యక్షులు తిరుపతి, సాయి రెడ్డి, సంతోష్, సీనియర్ నాయకులు రెబ్బస్ మల్లయ్య, రాపర్తి రమేష్, బాలసాని మహేష్, పెద్ది మధు, జవ్వాజి నరేష్, నాగేష్, శ్రీధర్, శేఖర్, పులి రమేష్, గంగారెడ్డి, మహేందర్ రెడ్డి, పల్లి వంశీ, బద్దం జలపాతి రెడ్డి, బొడ్డు బక్కన, అనిల్ రావు, వేంపల్లి మధు, సత్యపాల్, శ్రీనివాస్, సాగర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడి గురుజులపై భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని 28వ వార్డులో గల చారిత్రక కట్టడం "గడి గురుజుల" వద్ద భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేయాలని ఆ వార్డు కౌన్సిలర్ కొక్కెర వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ మహ్మద్ షాహిద్ లను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇటీవల మున్సిపల్ సాధారణ సమావేశంలో పట్టణ గౌరవార్థం ఒక చోట అత్యంత ఎత్తైన జాతీయ జెండాను ఏర్పాటు చేయాలని ఎజెండాలోని 20వ అంశంగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఆ జెండాను ఏర్పాటు చేయడానికి గడి గురుజుల ప్రాంతమే అత్యంత అనువైనదని వెంకటేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"కోరుట్ల పట్టణ చరిత్రలో గడి గురుజులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇప్పటికే ఈ కట్టడం జాతీయ జెండా రంగులతో అలరారుతూ ప్రజలను ఆకట్టుకుంటోందన్నారు. ఇక్కడ హై మాస్ట్ ఫ్లాగ్ ఏర్పాటు చేయడం వల్ల ఆ చారిత్రక కట్టడానికి మరింత శోభ రావడమే కాకుండా, పట్టణానికి వచ్చే పర్యాటకులకు, ప్రజలకు ఇది ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. మున్సిపల్ పాలకవర్గం, అధికారులు సానుకూలంగా స్పందించి, వెంటనే పనులు ప్రారంభించాలని కోరుతున్నామన్నారు.

## 24 గంటల్లోపే మంచినీటి సరఫరాను పునరుద్ధరించిన సర్పంచ్


మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలోని 9,10 వార్డు ప్రజలకు మంచినీటి సరఫరా అందించే బోరు బావి మోటర్ చెడిపోవడంతో వార్డు ప్రజలు మంచినీటికి ఇబ్బందులు పడకుండా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సంకుర్తి తిరుపతి స్పందించి 24 గంటలలోపే తిరిగి మంచినీటి సరఫరాను పునరుద్ధరించారు, ఆయా వార్డులకు సరఫరా చేస్తున్న బోరుబావి మోటారు పలుమార్లు మరమ్మతుకులోనై కాలిపోవడంతో దాని స్థానంలో యుద్ధ ప్రాతిపదికపై కొత్త మోటర్ ను అమర్చి సోమవారం తిరిగి ఆయా వార్డు ప్రజలకు నీటి సరఫరాను కొనసాగించారు, దీంతో ప్రజలు సర్పంచ్ స్పందన పై అభినందించారు, ఇదిలా ఉండగా, ఈ వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక కార్యచరణ చేపడుతున్నట్లు, అందులో భాగంగా గ్రామంలోని బోరింగ్ లను మరమ్మతు చేయించి, ప్రజలకు మంచినీటి సమస్య తో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ సంకుర్తి తిరుపతి తెలిపారు, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు హరీష్, స్థానిక యూత్ మనోజ్, నవీన్, ప్రశాంత్, లక్ష్మణ్ పాల్గొన్నారు,

## కోరుట్ల బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి

కోరుట్ల, ప్రభాతవార్త :



బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం సోమవారం చేపట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదన్నారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్షి     ్మ, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూసమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారని, రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ నిరక్ష     ్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడంలేదని, మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదన్నారు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ తరపున కోరుతున్నాము. భూ భారతి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతు కోరుట్ల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కస్తూరి లక్షీ     ్మ నారాయణ, ప్రధాన కార్యదర్శిలు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ,గిన్నెల శ్రీకాంత్, పోతుగంటి శ్రీనివాస్, ఇట్యల నవీన్, మచ్చ శేఖర్ ,తులసి కృష్ణ, బెక్కం అశోక్ ,బీజేవైఎం అధ్యక్షులు కలాల సాయిచందు, మర్రిపెల్లి నవీన్ నల్ల రాజాం ,బాల్క ప్రేమ్ సాగర్,ఆడెపు ప్రణయ్, బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణా అరికట్టాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :




గోవుల అక్రమ రవాణా అరికట్టాలని కోరుతూ బీజేపీ మండల పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల విశ్వాసాన్ని, 33 కోట్ల దేవుళ్ళు కొలువైన అవులని కాలేబాల లకు తరలించకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని, పాడిపశువుల రక్షణకై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల సురేష్, పార్లమెంట్ కో కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోస్కి మదు భారతీయ జనపతి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తౌటి తిరుపతిరెడ్డి మామిడి ధర్మారెడ్డి,బత్తుల రమేష్,సర్పంచులు లక్షీ     ్మపతి, మండల నాయకులు హన్మాండ్లు, మాజీ ఎంపిటిసి మ్యాకల రాజు, ఉపసర్పంచ్ అదే రమేష్, హన్మంతా చారీ, బండ గణేష్, సీనియర్ నాయకులు చంద రమేష్, బొడ్డు మహేష్ కార్యకర్తలు పాల్గొన్నారు

## కొండాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మేడిపల్లి మండల ఎంపీడీవో గంగాధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 30వ తేదీ లోపు అందరూ తమ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకోవాలని ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ దశలో అసంపూర్తిగా ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లుల విషయంలో ఎలాంటి ఆలస్యం జరిగినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాన్ని సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వందన, పంచాయతీ సెక్రటరీ ఎస్‌డీ ఇషాక్, వైఎస్ శ్రీనివాస్ గౌడ్, కారోబార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాటిపల్లి లో విద్యార్థులకు క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

**మండల విద్యాధికారి జయసింహారావు**

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల స్థాయి క్రీడా పాఠశాల 4వ తరగతి ప్రవేశం కోసం ఎంపిక పోటీలు తాటిపల్లి గురుకుల పాఠశాలలో 17న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మల్యాల మండల విద్యాధికారి జయసింహ రావు తెలిపారు. ఇందులో అర్హత సాధించిన విద్యార్థులను జిల్లాస్థాయి ఎంపిక పోటీలకు పంపుతామని తెలిపారు. పోటీలలో పాల్గొను విద్యార్థులు ఆన్లైన్ పత్రం, ఆధార్ కార్డు, జన్మదిన ధృవీకరణ పత్రం, 3వ తరగతి ప్రోగ్రెస్ కార్డు మరియు కుల ధృవీకరణ పత్రం ప్రతులు 5ఫోటోలు తీసుక రావాలని, ఎంపిక పరీక్షలలో 30 మీటర్ల స్ప్రింట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెసిబులిటి టెస్ట్, మెడిసన్ బాల్ త్రో, 800 మీటర్ల పరుగు లో పరీక్ష లు ఉంటాయని ఆయన తెలిపారు

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 16, ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్యతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆఫీస్ మెయింటెనెన్స్ సబార్డినేట్ యూనియన్ ప్రతినిధులు దేవేందర్, రజిత తమ దరఖాస్తులో ఎంసిసి ఆఫీస్ మెయింటెనెన్స్ సబార్డినేట్ లకు గత 10 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను ప్రస్తుత నిత్యవసరాల దృష్ట్యా పరిశీలించి అందించాలని కోరారు. బెల్లంపల్లి పట్టణంలోని 17వ వార్డు షంషేర్ నగర్ స్కూల్ చెందిన లక్ష్మణరావు తమ ప్రాంతంలోని ప్రభుత్వ వాటర్ ట్యాంక్ ను మున్సిపల్ అధికారుల సమన్వయం లేకుండా కూల్చి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్జి సమర్పించారు. మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామానికి చెందిన కోట లక్షి ్మ తన భర్త వికలాంగుడని, తన కుమారుడు 7వ తరగతి చదువుతూ గురుకుల పరీక్ష రాసాడని, సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని కొత్తూరు గ్రామ రైతులు తాము గత సీజన్ లో పండించిన సన్న రకం వడ్లు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించామని, ఇందుకు గాను బోనస్ డబ్బులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం మాదారం గ్రామానికి చెందిన మహమ్మద్ ముజాహద్ హుస్సేన్ గ్రామ శివారులో తనకు గల భూమి నుండి కొంత భాగాన్ని ఇతరుల పేరుట



అక్రమంగా పట్టా చేశారని, ఈ పట్టాను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లి మత్స్య సహకార సంఘం సభ్యులు ఎన్నికలను నూతన సభ్యుల పేర్లు నమోదు చేసే వరకు నిలిపివేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని సర్వాయిపేట గ్రామానికి చెందిన ఆలం మల్లేష్ తమ కుటుంబ సభ్యుల పేరిట ఉన్న భూమిని వారు మరణించినందున వారసలమైన తమ పేరిట మార్చాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన దుర్గమ్మ నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారుఅనంతరం ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల అధికారులు, ఆయా కార్యాలయాల సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని తెలిపారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులములు, షెడ్యూల్ తెగల వసతి గృహాలలో ఏమైనా మరమ్మత్తులు ఉన్నట్లయితే సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. నీటిపారుదల, వ్యవసాయం, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తమ పరిధిలోని సమస్యలపై దృష్టి సారించాలని, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో లోతట్టు ప్రాంతాలలో వరదల కారణంగా ఇబ్బందులకు గురయ్యే గృహ నివాసాలను గుర్తించి పూర్తి వివరాలతో నివేదిక రూపొందించాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు సమర్పించే నివేదికల ఆధారంగా ప్రజా ప్రయోజనార్థం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలిప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో గల ఆదర్శ పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఆహారం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. బాలికల వసతి గృహంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం హాజీపూర్ మండలం గుడిపేటలోని చందనాపూర్ లో గల పట్టణ ఆవాస పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన అదనపు గదులు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థుల ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో గుట్రాజ్‌పల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రభంజనం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గుట్రాజ్‌పల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలతో మెరిశారు.ఆదివారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ స్కూల్‌లో నిర్వహించిన అంతరాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్‌లో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు తమ నైపుణ్యంతో విజేతలుగా నిలిచారు.ఈ పోటీల్లో వాసాల హిమ వర్షిణి!!వెండి పతకం సాధించగా, సంబ కావ్య శ్రీ,!!బూస హర్షవర్ధన్,మొతుకు అశ్వంత్!!కాంస్య పతకాలు సాధించి పాఠశాల పేరును రాష్ట్ర స్థాయిలో చాటారు.విజేతలను అభినందిస్తూ సోమవారం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు!!జంగం గంగ నర్స!!య్యమాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణ పెరుగుతాయని కొనియాడారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్!!మర్రిపెల్లి శ్రీనివాస్‌ను, పతక విజేతలను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. విద్యార్థుల ప్రతిభ పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## వడదెబ్బ మృతులకు పరిహారం కు ఉత్తర్వులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

వేసవిలో వడ దెబ్బ ప్రమాదం పొంచి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం వడ దెబ్బను ప్రత్యేక విపత్తు కింద గుర్తించి రూ. 4లక్షల పరిహారంను అందించడానికి తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిహారం ఎలా పొందాలో వివరాలను తెలంగాణ రెవిన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు. వ్యక్తి మృతి చెందితే వివరాలను సంబందించిన తహసీల్దార్ కార్యాలయంలో తెలియజేయాలి. తహసీల్దార్, ప్రభుత్వ వైద్యాధికారి, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆయా వ్యక్తి మృతి పై విచారణ జరుపుతారు. ..తహసీల్దార్, వైద్యాధికారి, ఎస్. ఐ, లు వేర్వేరు గా పరిశీలిలన రిపోర్టులను రూపొందిస్తారు. భాధితుల దరఖాస్తుతో పాటు అధికారుల రిపోర్టులను తహసీల్దార్ కలెక్టర్ కు పంపిస్తారు. ..కలెక్టర్ రిపోర్టులను పరిశీలించి వడదెబ్బతోనే మృతి చెందినట్లయితే మృతుని కుటుంబానికి రూ. 4లక్షల పరిహారం ను అందజేస్తారు.

## మంత్రి లక్ష్మణ్ కుమార్ ను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ యశోద హాస్పిటల్ లో తీవ్ర్వరంతో అడ్మిట్ అయి చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్



## డాక్టర్ కవితా రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ కౌన్సిల్ చైర్మన్ హెల్త్ , ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కవితా రెడ్డి నీ వారి ఛాంబర్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

## కల్లెడ చిన్నారులకు అండగా సత్యసాయి సేవా సమితి,నిత్య జనగణమన గ్రూప్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ముగ్గురు చిన్నారులను ఆదుకునేందుకు జగిత్యాల భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు.భక్తుల సహకారంతో సేకరించిన 58,000 నగదును, అలాగే నిత్య జనగణమన గ్రూప్ తరపున అందిన 17,500 మొత్తాన్ని కలిపి, మొత్తం 75,500 రూపాయలను ఆ పిల్లల పేరిట బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.దీంతో పాటు,సుమారు 3,000 రూపాయల విలువైన నిత్యావసర సరుకులు తినుబండారాలను చిన్నారులకు అందజేశారు.కష్టకాలంలో ఉన్న ఆ ముగ్గురు పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించిన సత్యసాయి సేవా సమితి సభ్యులను,దాతలను గ్రామస్తులు అభినందించారు.స్వామి వారి కృపతో చిన్నారులకు ఈ చిన్నపాటి చేయూతను అందించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్,చిటు మల్ల లక్షీ ్మనారాయణ,గూడూరు మురళీధర్ రావు, ఉత్తూరి గంగాధర్,కల్లెడ నుండి గంగాధర్,చైల్డ్ వెల్ఫేర్,చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ హరీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రధాని మోడీ చెరిస్మతోనే ఎంపీగా గెలిచావు

**బి జె పి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావును విమర్శించడం సరికాదు**

**సిద్ధాంతాలు నైతికత గురించి మాట్లాడే అర్హత నీకు లేదు ..**

**కార్యకర్తలను నిర్మాణం చేసిన పార్టీ బిజెపి. ఈనాడు అధికారానికి పునాది కార్యకర్తలే.**

**కార్యకర్తలను అవమాణించడం ఎంపీ అర్వింద్ కు తగదు. ..**

**బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ప్రధాని మోడీ చెరిస్మాతోనే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గెలిచాడని తన సొంత ఇమేజి ఏమీ లేదని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలో నీ ఓ ఫంక్షన్ హాలులో సోమవారం బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ముదిగంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అర్వింద్ కు ఆదర్శం తన తండ్రి అని, అలాంటి వ్యక్తికీ కార్యకర్తలు ఆదర్శం ఎట్లా అవుతారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో అన్నీ పదవులు అనుభవించి, పార్టీ ఓడిపోగానే బిఆర్ఎస్ లో చేరిన చరిత్ర మీ నాన్నదనే విషయాన్ని అర్వింద్ మర్చిపోవద్దన్నారు., అవకాశాల కోసం అన్ని ఇచ్చిన పార్టీని మారిన మీ నాన్న ను, మిమ్మల్ని చూసి బిజెపి కార్యకర్తలు నేర్చుకోవాల అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధంతం కోసం ప్రాణత్యాగాలు చేసిన రామన్న, గోపన్న, జితేందర్ రెడ్డి, మధుసూదన్ గౌడ మాకూ ఆదర్శం అన్నారు. రెండు సార్లు మీ నాన్న ధర్మపురి శ్రీనివాస్ ని ఓడగొట్టరనే ఈర్ష్యతోనే మాజీ ఎమ్మెల్యే యేండల లక్ష్మి నారాయణను పక్కన పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అర్వింద్ వచ్చాక పార్టీ నిర్మాణం జరగలేదని, 1999,2005 లోనే మున్సిపల్ చైర్మన్ లను గెలిచి, ఎమ్మెల్యే యేండల లక్ష్మీనారాయణ ను గెలిపించిన చరిత్ర బిజెపి ది అని అర్వింద్ గుర్తుంచుకోవాలన్నారు. మెట్ పెల్లి, రాయికల్ లో మెజార్టీ స్థానాలు బిజెపి గెలిస్తే ఎందుకు పార్టీకి చైర్మన్ పీఠం దక్కేలా ప్రయత్నం చెయ్యలేదో పార్టీకి, క్యాడర్ కు, ప్రజలకు అర్వింద్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల లో అంకుల్ ఆనందం కోసం మున్సిపల్ ను బిజెపి వశం కాకుండా తాకట్టు పెట్టిన విషయం ఎంపీ అర్వింద్ గుర్తు తెచ్చుకోవాలని హితవు పలికారు. నిజాయితీ గురించి, సిద్ధాంతం గురించి మాట్లాడే నైతికత అర్వింద్ కు లేదని, ఆయన డిక్టేటర్ లా ఫీల్ అవడం సబబు కాదన్నారు. నా గురించి, నా ఫ్యామిలీ చరిత్ర గురించి మాట్లాడే స్థాయి అర్వింద్ కు లేదని గమనించలన్నారు. నేను ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో ఓట్లు రాలేదని ఎంపీ విమర్శించడం విడ్డురం అని, ఆ ఎన్నికల్లో ఒక్క రాజాసింగ్ మినహా ఎవరు గెలవలేదని గుర్తుంచుకోవాలన్నారు. కోరుట్ల లో బిజెపి కీ ఓటు బ్యాంకు ఉందని అక్కడ పోటీ చేసి, ఎందుకు ఓడిపోయావ్ అనే విషయం పై సమాధానం చెప్పి, తర్వాత నా గురించి మాట్లాడాలని రవీందర్ రెడ్డి హెచ్చరించారు. మొన్నటి ఎన్నికల్లో వచ్చిన ఓట్లు ప్రత్యేక పరిస్థితి తో పాటు పార్టీ గ్రాఫ్, మోదీ చరిష్మా తప్ప నువ్వు చేసింది ఏమి లేదని గ్రహించాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు గారిని విమర్శిస్తావా? ఆయన చరిత్ర నీకూ తెలుసా, స్థాయి తెలుసుకోకుండా మాట్లాడ్డం అహంకార పూరిత ధోరణికి నిదర్శనం అన్నారు. పార్టీకోసం పని చేసి ఎంపీగా నీ గెలుపులో కీలకపత్ర పోషించిన మమ్మల్ని అణగాదొక్కే ప్రయత్నం చెయ్యడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. కార్యకర్తలు అధైర్యపడొద్దని, అందరం కలిసి పార్టీని నిలబెట్టుకోవాల్సి న అవసరం ఎంతయినా ఉందన్నారు. మన మోనం వల్ల పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కార్యకర్తలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. తాము పార్టీలోనే ఉన్నామని, ఉంటామని తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు నాయకత్వం లో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశం లో బిజెపి సీనియర్ నాయకులు ఎ సి ఎస్ రాజు, కౌన్సిలర్ అరవ లక్ష్మి, , ఆంకరీ సుధాకర్, లింగ రెడ్డి, ఠాకూర్ కిషోర్ సింగ్, గోగికర్ మహేందర్, గొడిషెల నాగరాజు, బుర్ర ప్రమోద్, కూర్మచలం సతీష్, బిట్టు పాల్గొన్నారు...

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో కేజీబీవీ, యు ఆర్ ఎస్,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై నిరసన

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..**

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కేజీబీవీ యుఆర్ఎస్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై మూడు దశల నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవేల శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో 18 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఎస్ఎస్సి ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం 29 రోజులు నిరవధిక సమ్మె చేసిన వారి సమస్యలు పరిష్కారం కాలేదు. నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా 29 రోజుల వేతనాన్ని కూడా మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు ఎలాంటి హామీ నెరవేరలేదు.. కేజీబీవీ, యు ఆర్ ఎస్ లో పనిచేస్తున్న ఎస్ఓలను ప్రిన్సిపల్ గాగుర్తించాలని, పి జి సి ఆర్ టి




లను జేయల్ గా, సీఆర్పీలను స్కూల్ అసిస్టెంట్ గా గుర్తించి వారికి పేస్కేల్ నిర్ధారించాలని, హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, పిఆర్ సి కమిటీ నివేదిక సూచనలకు అనుగుణంగా ప్రతీ సంవత్సరం వెయ్యి రూపాయలు ఇంక్రిమెంట్ మంజూరు చేయాలన్నారు, అదేవిధంగా సమగ్ర శిక్షలో భాగంగా పనిచేస్తున్న ఉద్యోగులను అందర్నీ రెగ్యులర్ ఉద్యోగులుగా, ఉపాధ్యాయులగా గుర్తించి బేసిక్స్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని మరికొన్ని డిమాండ్స్ చేయడం జరిగింది. ఈ నెల 20 చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ , అధ్యక్షులు నారాయణ, ఫారూక్ , రవి, రవీందర్ శ్యామ్ సుందర్, సురేష్, రమేష్, శ్రీశైలం, కృష్ణ, హన్మంత్, ప్రతాప్ చారి, గణేష్, విజయ్, శివ తదితరులు పాల్గొన్నారు..

## జగిత్యాల మినీ స్టేడియంలో 20న క్రీడా పాఠశాల మండల స్థాయి ఎంపిక పోటీలు

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

తెలంగాణ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాల కోసం జగిత్యాల మండల రూరల్ స్థాయి ఎంపిక పోటీలను ఈ నె ల20వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ములస్తం గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో ఉదయం 9 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు. మండల స్థాయి ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ఎంఈఓ వివరించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు 30 మీటర్ల స్ప్రింట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, మెడిసిన్ బాల్ త్రో, 800 మీటర్ల పరుగు వంటి శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులు ఆన్‌లైన్ దరఖాస్తు పత్రం, ఆధార్ కార్డు, 5 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, జనన ధృవీకరణ పత్రం, 3వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ హామీలను అమలు చేయాలని బిజెపి నిరసన

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు సౌల్లక్రాంతి ఆధ్వర్యములో సోమవారం ముస్తాబాద్ తహశీల్దార్ కార్యాలయం ముందు అర్థనగ్న ప్రదర్శన చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీల వినతి పత్రాన్ని తహశీల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిందని అన్నారు. ఈ కార్యక్రమములో బీజేపీ జిల్లాఉపాధ్యక్షులు మాల్లరపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, ఏళ్ళగిరిధర్ రెడ్డి, కోల కృష్ణ, చిటినేనీ శ్రీనివాస్ రావు, చిగురు వెంకన్న, మహేష్, గూడబాల్ రెడ్డి, మీసస్వామి, అనిల్, ధీటిసత్యంరెడ్డి, వేణు గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, పెద్దూరి శ్రావణ్, కరుణాకర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## దుస్తుల పంపిణీ

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:**



మండలంలోని బర్దిపూర్ గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం ముస్లిం సోదరులకు దుస్తులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన దుస్తువుల కిట్లను ముస్లిం సోదరి, సోదరీమణులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగం సాగర్, ఉప సర్పంచ్ భీంకర్ అఖిలేష్, సికిందర్, వహీద్, హుస్సేన్, అజీమ్, సాయి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల దీక్ష విరమణ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని పెద్దలింగాపూర్ గ్రామ శివారులో 11/6 కెనాల్ పూర్తి కోసం రైతులు చేపట్టిన నిరాహార దీక్షను సోమవారం విరమించారు. గత 35 రోజులుగా వివిధ రూపాల్లో రైతులు సాగు నీటి కోసం నిరసన చేపట్టగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న దాదాపు 10 రోజుల క్రితం దీక్ష శిభిరాన్ని సందర్శించి రైతులకు ధైర్యాన్ని కల్పించి సంబంధిత మంత్రులతో మాట్లాడిన విషయం తెలిసిందే. ప్రభుత్వం కాలువ పనుల సంపూర్తి కోసం నిధులు విడుదల చేయగా సోమవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ భాధ్యులు దీక్షా శిబిరానికి చేరుకొని రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

## బి టి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రంతిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం చలి వేంద్రం ఆరంభించారు. మండల కేంద్రములోని బస్టాండ్ పక్కన ప్రజల సౌఖర్యార్థం చల్లని త్రాగు నీరు అందించే చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి దృష్ట్యా ఆయా గ్రామాల నుండి అవసరాల కోసం వచ్చే ప్రజల కోసం మంచి నీరు అందించడం జరుగుతుందన్నారు. ఈకార్య క్రమంలో బొల్లారం ప్రసన్న కుమార్, ఎర్రోజు సంతోష్, సాదుల నిరంజన్, బోయిని రంజిత్, బొల్లం రాంసాగర్, గజ్జల శ్రీనివాస్, అంతగిరి అనిల్, శ్రీనివాస్, పయ్యావుల నవీన్, సందవేని శేఖర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని జిల్లా వైద్యాధికారి రజిత తెలిపారు . సోమవారం ప్రైవేట్ ఆసుపత్రుల స్కానింగ్ సెంటర్ల ను జిల్లా వైద్యాధికారి రజిత తనిఖీలు నిర్వహించారు . ఈ సందర్భంగా డిఎంహెచ్ వో మాట్లాడుతూ ప్రతి రేడియాలజిస్ట్ రెండు హాస్పిటల్లో స్కానింగ్ మాత్రమే చేయవలసిందిగా సూచిస్తూ, ఫారం ఎఫ్ ఆడిట్లో గర్భిణీ స్త్రీల రిఫరల్ స్లిప్ , స్కానింగ్ ఫిలిం ఫారం ఎఫ్ నకుజతపరచాలని అన్నారు .స్కానింగ్ సర్టిఫికెట్లు లో నమోదు అయిన మిషన్ యొక్క నెంబర్, స్కానింగ్ మిషన్ నెంబర్ ఉండాలని సూచించారు.గర్భస్థ పూర్వ పిండ లింగ నిర్ధారణ నిషేదితమని తెలిపారు. స్కానింగ్ నిర్వాహకులు, రేడియాలజిస్టు తెలిపిన పి సి పి ఎన్ డి టి చట్టం ప్రకారం 10,000 రూపాయల

## ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



అసంపూర్తిగా మిగిలి ఉన్న11/6 కెనాల్‌కు నిధులు విడుదల చేయించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వెల్జిపూర్ రైతులు సోమవారం అభినందనలు తెలిపారు.చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.మరోసారి రైతు బాంధవుడుగా నిలిచారని తెలిపారు.కొనియాడారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ నవీన్,మాజీ సర్పంచ్ వెంకటేశం,డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్ రెడ్డి,వార్డు సభ్యులు గొల్ల కమిటీ మల్లవ్వ శంకర్,బొజ్జ శ్రీనివాస్, సంగెపు వేణు,సంగెం ముత్తవ్వ,దేశెట్టి కవిత, బాబు చందర్,చిట్యాల శ్రీనివాస్,మహిళా రైతులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామపంచాయితీ పరిధిలోని మూడు అంగన్వాడి కేంద్రాలకు సంబంధించి గర్భిణీలకు సోమవారం సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. స్థానిక రైతు వేదిక లో నిర్వహించిన కార్యక్రమంలో 20 మంది గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, 10 మంది చిన్నారులకు అన్న ప్రసన్న చేశారు. ఆరోగ్యపరంగా గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పోషకాహారం సంబంధించి ఆకుకూరలు పాలు పండ్లు గుడ్లు తినాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన, సిడిపిఓ ఉమారాణి సూపర్వైజర్ పి. రేణుక, కార్యదర్శి రీతు, ఏఎన్ఎం హేమలత, భారతి, వార్డు సభ్యులు జ్యోతి, శిరీష, ఉప సర్పంచ్ సుదర్శన్, అంగన్ వాడి టీచర్లు అంజలి, పద్మ లతోపాటు ఆయాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం



**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

బదనకల్ గ్రామసర్పంచ్ చిగురు నరేష్ ఆధ్వర్యములో గ్రామ పంచాయతీ పాలకవర్గం,సిబ్బందికి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా సురభి వెంకట్రావు మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిచిన మూడు నెలల్లోనే గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్న సర్పంచ్ నరేష్ ప్రజల మన్ననలు పొందారని అన్నారు.గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపి,ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి నా వంతు సహాయం గ్రామానికి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమములో తుపాకుల రవిగౌడ్,మారెడ్డి వెంకట్ రెడ్డి,యాదగిరి గౌడ్, శరత్ గౌడ్,శ్రీనివాస్,సౌమ్య,అనుష,కనుక,లక్షి మ్మ,వార్డు సభ్యులుకొమ్మేట వెంకటయ్య,కొమ్మెట పోచయ్య,వేణుగోపాల్ రావు,బేరుగు నవీన్,తదితరులు పాల్గొన్నారు.



జరిమానా తో పాటు మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నాగేంద్రబాబు,డిప్యూటీ డెమో రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని వెంటనే ఆపేయాలి.




**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:**

యుద్ధ ఉన్మాది అయినా అమెరికా అధ్యక్షుడు ట్రంపు ప్రపంచ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం పట్ల మోడీ తన వైఖరి స్పష్టం చేయాలి.. గత 17 రోజులుగా ఇరాన్ పై అమెరికా మరియు ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధాన్ని నిరసిస్తూ యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదాలు చేస్తూ ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శనగా వెళ్లి అక్కడ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి మంద సుదర్శన్ పట్టణ కార్యదర్శి పంతం రవి మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ అమెరికా దేశ అధ్యక్షుడైన ట్రంపు యుద్ధోన్మాదం రోజురోజుకు తారస్థాయికి వెళుతుందని ఇరాన్లో అన్వాయిదాలు ఉన్నాయని సాకుతో ఇజ్రాయిల్ దేశాన్ని అడ్డుపెట్టుకొని గత 17 రోజులుగా ఇరాన్ లో మరణ హోమం సృష్టిస్తున్నాడని గత కొద్ది రోజుల ముందే వెనిజులా దేశ అధ్యక్షుడు ట్రంప్ మాట వినడం లేదని దేశ అధ్యక్షుడు నికాలస్ మధురోను మరియు అతని భార్యను కిడ్నాప్ చేసి న్యూయార్క్లో నిర్బంధించడం జరిగిందని ఆ క్రమంలోనే ఇప్పుడు ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దేశాలు దురాక్రమణ దాడులు చేస్తుందని వారు అన్నారు ఇప్పటికే వేలమంది ఇరానీలు చనిపోయారని వేలాది మంది క్షతగాత్రులు అయ్యారని వేల కోట్ల రూపాయల నష్టం జరిగిందని కనుక ఇప్పటికైనా ఇరాన్ పై యుద్ధాన్ని వెంటనే అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఆపివేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కడారి రాములు సోమ నాగరాజు మంద అనిల్ కూర రాకేష్ అజ్జ వేణు పవిత్ర మంజుల గాజుల లింగము వడ్డేపల్లి లక్ష మ్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయాలని బిజెపి నిరసన



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ బిజెపి నాయకులు సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం హామీలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ మారుతి రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, కార్యదర్శిలు దుర్గేష్ యాదవ్, రాజు, సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్, ఆంజనేయులు, దేవయ్య, కృష్ణ కాంత్ యాదవ్, శ్రీనివాస్, అంజన్ రావు, దేవేందర్ యాదవ్, దేవరాజు రవీందర్




## స్వచ్ఛంద డ్రైవర్ గా పని చేస్తున్న వార్డు సభ్యుడు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని వల్లంపట్ల గ్రామములో పంచాయతీ పరిధిలో చెత్తను తరలించడానికి ట్రాక్టర్ డ్రైవర్ అందుబాటులో లేకపోవడముతో వార్డు సభ్యుడు స్వచ్ఛందంగా సోమవారం నుండి డ్రైవర్ గా ప్రజలకు సేవలు అందిస్తు చెత్తను తరలించే కార్యక్రమం చేపట్టాడు.గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా గతములో పని చేసిన బాబు దాదాపు 15 రోజుల నుండి విధులు సక్రమంగా నిర్వహించడం లేదని, ఇండ్లల్లో చెత్త కూరుకుపోడముతో ప్రజల నుండి వస్తున్న విమర్శలను దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ నేరెళ్ల విజయ్ సూచనలతో గ్రామ 7వ వార్డు సభ్యుడు సందెవేణి రాజశేఖర్ సోమవారం నుండి స్వచ్ఛందంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించి డంపు యార్డుకు తరలిస్తుండటముతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## గురుకుల పాఠశాల తనిఖీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం నర్మా ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారము తహసిల్దార్ మారుతి రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రిజిస్టర్లు పరిశీలించారు. పాఠశాలలోని వసతుల విషయమై విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. నీటి వసతి ఇతరత సౌకర్యాల విషయమై పాఠశాల సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారము భోజనము అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. వసతి గృహం లోని వసతులు, వంట రూమ్ లోని భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. తహసిల్దార్ వెంట ఆర్ఐ సత్యం పాల్గొన్నారు.

## బీసీ సాధికారిక సంఘం సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులుగా నరేంద్రచారి

**ముస్తాబాద్ ప్రభాత వార్త**



:బీసీ సాధికారిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యములో రాజన్న సిరిసిల్లజిల్లా బీసీ సాధికారిక సంఘం సోషల్ మీడియా అధ్యక్షులుగా సోమవారం నరేంద్రచారిని నియమించారు.ఈ సందర్భంగా నరేంద్రచారీ మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించిన కొండదేవయ్య,పొలాస నరేందర్,మేన్గని మనోహర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆరు గ్యారంటీల అమలుపై తహసీల్దార్ కు వినతి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలనీ స్థానిక తహసీల్దార్ ఫారూక్ కు బీజేపీ నాయకులు సోమవారం వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఇంచార్జ్ ఆడిచర్ల రాజు,అధ్యక్షులు అనిల్,సీనియర్ నాయకులు మేకల మల్లేశం,దేశెట్టి శ్రీనివాస్,కొలనూరు ముత్తవ్వ,బత్తిని స్వామి,మామిడి హరీష్ ఉప సర్పంచ్ దాసరి శ్రీనివాస్,ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి,దూది సుధీర్ , కరికే నవీన్,మారవేణి రాజు,గుంటి మహేష్,తుమ్మనపల్లి కమలాకర్ రావు,పిల్లి గోపాల్,దండ్ల సురేష్ పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 57**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ మాట్లాడుతూపలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 57 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వెంటనే మక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- ఎంపీ అర్వింద్ ధర్మపురి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో రైతులు పండించిన మక్క పంటకు సంబంధించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి లేఖ రాశారు. జిల్లాలో ఈ సంవత్సరం పెద్ద ఎత్తున మక్క పంట పండిందని, అయితే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ఆలస్యం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మక్కకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) రూ.2400 ప్రకటించినప్పటికీ, కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు క్వింటాల్‌కు రూ.1700 నుంచి రూ.1800 వరకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీని వల్ల ప్రతి రైతు సగటున రూ.20,000 నుండి రూ.25,000 వరకు నష్టపోతున్నారని ఎంపీ తెలిపారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి మక్కను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. అలాగే రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి, మక్క కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి సూచించారు.

## మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**ప్రజావాణిలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి రైతులతో కలిసి వినతి**

**ఇందిరా భవన్ నుండి కలెక్టరేట్ వరకు రైతులతో బైక్ ర్యాలీ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి సోమవారం జీవన్ రెడ్డి రైతులతో కలిసి ర్యాలీగా కలెక్టరేట్ కు తరలివెళ్లారు. అనంతరం రైతులతో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజావాణి లో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో సుమారు 50 వేల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగుచేస్తున్నారని తెలిపారు. వరికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. మొక్క జొన్న రైతులు వన్య ప్రాణుల బెడద, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంట సాగు చేస్తున్నారని, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యంతో రైతులకు కనీస మద్దతు దర రూ.2400 దక్కడం లేదన్నారు. ఏటా ఈదురుగాలులు, వడగళ్ల వానతో మొక్కజొన్న రైతులు పంట నష్టపోతున్నారని, రాష్ట్రంలో పంటల బీమా పథకం అమలులో లేకపోవడంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే పరిహారం అందజేయాలన్నారు. మొక్క జొన్న రైతులు ఎకరానికి 30 వేలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్నారని వివరించారు. పంట చేతికి వచ్చిన కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడంతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జాప్యంతో రైతులకు కనీస మద్దతు ధర పొందలేకపోతున్నారని వెల్లడించారు. ప్రతి క్వింటాల్ పై రైతు రూ.500 చొప్పున సుమారు 30 క్వింటాళ్లకు ఎకరానికి సుమారు 15000 నష్టపోతున్నారని, ఉమ్మడి రాష్ట్రంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి మార్క్ఫెడ్ ఆద్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారనీ గుర్తు చేశారు. పంట సాగు చేసే సమయంలోనే పరిమితి లేకుండా రైతులకు భరోసా కల్పించేలా రైతు భరోసా పంట సాగు చేపట్టేందుకు రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, కనీస మద్దతు ధర కల్పించడంతోపాటు కోతుల బెడద నివారించేందుకు చర్యలు చేపట్టాలని, గతంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు నిర్వహించిన చోట ఉగాది పండుగ నుండి మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.



# జగిత్యాల వార్త

## క్రీడా పాఠశాలలో ప్రవేశాలు

**17న కొడిమ్యాలలో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల మండల స్థాయి ఎంపికలు**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



స్పోర్ట్స్ స్కూల్‌లలో 4వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే మండల స్థాయి ఎంపికలు ఈనెల 17వ తేదీ మంగళవారం రోజున కొడిమ్యాలలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఫిజికల్ డైరెక్టర్ల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం హకీంపేట, హన్మకొండ, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్‌లలో ప్రవేశాల కోసం మొత్తం 100 సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. TGSS Telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మండల స్థాయిలో బ్యాటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ పరీక్షలు జరగనున్నాయని, అభ్యర్థులు అవసరమైన ధృవీకరణ పత్రాలతో 30 నిమిషాల ముందుగానే హాజరు కావాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈనెల 31న జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి ఎంపికలకు పంపిస్తామని తెలిపారు. పూర్తి వివరాల కోసం కొడిమ్యాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజామల్లయ్యను 9441431287 నంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్లు లక్షీ       మ్రరాం నాయక్, భీరయ్య పాల్గొన్నారు.

## పోరండ్ల గ్రామంలో ముమ్మరంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:




పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా సోమవారం జగిత్యాల మండలం రూరల్ పోరండ్లగ్రామంలో పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈ నెల మార్చి 10 నుండి ఏప్రిల్ 9 వరకు నిర్వహించే ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, గ్రామంలోని 96 తెల్లజాతి పశువులకు, 239 గేదెలకు కలిపి మొత్తం 335 పశువులకు టీకాలు వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి అత్యంత వేగంగా ప్రబలే ప్రమాదకరమైన వైరస్ వ్యాధి అని పేర్కొన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులకు తీవ్రమైన జ్వరం రావడం, నోటిలో పొక్కులు ఏర్పడి సొంగ కారడం వల్ల మేత మేయలేక పశువులు మృత్యువాత పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు తమ పశువులను కాపాడుకోవడానికి తప్పని సరిగా టీకాలు వేయించుకోవాలని ఆయన సూచించారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్లు విశాల్, నరేష్, జ్యోతి, ఆఫీస్ సబార్డినేట్స్ అనిత, రాములు, వెంకటమ్మ, గంగయ్య, రాజు, గ్రామ సర్పంచ్ నక్క హరీష్, ఉప సర్పంచ్ ముద్దం మల్లేష్, కారోబార్ రాజిరెడ్డి, గ్రామ కార్యదర్శి కిరీటి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కోరపల్లి గ్రామంలో..
## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అక్రమ వసూళ్లపై..
## ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామపంచాయితీలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో గ్రామకమిటీ సభ్యులు పెద్ద మొత్తంలో అక్రమ వసూళ్లకు పాల్పడి అర్హులైన పేదలను పక్కనపెట్టి డబ్బు చెల్లించిన వారికి ఇండ్లు మంజూరు చేస్తున్నారని, వసూళ్లు చేసిన సంఘటనపై పూర్తి సాక్షాదారాలతో సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో గ్రామానికి చెందిన మొగిలిపాక లక్ష్మణ్, గండి చంద్రమోహన్‌లతో పాటు పలువురు ఫిర్యాదు చేసారు. మొదటి నుండి ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన పేదలను పక్కనపెట్టి వారి బంధువులను, వారికి సొమ్ములు చెల్లించిన వారిని ఎంపిక చేయడంపై గ్రామంలో చాలా కాలంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కమిటీ సభ్యులు కొందరు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల నుండి డబ్బు వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తులు కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో



Prajavani Acknowledgement Receipt

| | |
|---|---|
| Name | M. Laxman |
| Mobile No. | : 8106607260 |
| Address | jammikunta,jammikunta,jammikunta |
| Village | :KORAPALLI |
| Mandal | :JAMMIKUNTA |
| Grievance Subject | Requests |

Your Grievance is Registered vide Registration no.KA064/E/2026/00004 On 16/03/2026
Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to
PD HOUSING

తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ చిత్రామిత్రా విచారణకు హౌసింగ్ శాఖ ప్రాజెక్టు అధికారి (పిడి)కి, జిల్లా డిపివోకు విచారణకు ఆధేశించారు. హుజురాబాద్ నియోజకవర్గ కొంతమంది అధికార పార్టీ ముఖ్య నేతలు మొదటి నుండి నోటిపై చేసిన ఇందిరమ్మ ఇండ్ల లిస్టును సైతం కనీసం కోరపల్లి గ్రామంలో వెల్లడించకుండా మూడు నెలలుగా పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. నరగామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చేస్తున్న అక్రమ వసూళ్లపై తగు చర్యలు తీసుకోని, అర్హులైన లబ్దిదారులకు న్యాయం చేయాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేసారు. కోరపల్లి గ్రామంలో జరుగుతున్న అక్రమ వసూళ్ల దందాపై నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చొరవ తీసుకుని, గ్రామ కమిటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కరీంనగర్ వార్త



## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పక్కాగా అమలు చేయాలి

### లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలి
### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
### ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై సమీక్ష

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారుల తో కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని, లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మహిళా సంఘాల భవనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. తమ పరిధిలోని అన్ని అంశాలపై యాక్షన్ ప్లాన్ అమలు చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపల్లి ఎస్.హెచ్.ఓగా ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్ బాధ్యతల స్వీకరణ

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*



కొత్తపల్లి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్.హెచ్.ఓ)గా2023 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐపీఎస్ అధికారి సోహం సునీల్ నియమితులయ్యారు. శిక్షణలో భాగంగా ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించారు. ప్రస్తుతం కరీంనగర్‌లో ట్రైనీ ఐపీఎస్‌గా విధులు నిర్వహిస్తున్న సోహం సునీల్, క్షేత్రస్థాయిలో పోలీసు యంత్రాంగం పనితీరును అర్థం చేసుకోవడానికి మూడు నెలల పాటు కొత్తపల్లి ఎస్.హెచ్.ఓగా సేవలందించనున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ శిక్షణ కొనసాగనుంది.

## ప్రజావాణి లో 142 బదరఖాస్తుల స్వీకరణ

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు ఆదేశించారు .జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో142 దరఖాస్తులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వీకరించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చూడాలన్నారు. గత ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు .ఈ ప్రజావాణిలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు ఆయా శాఖల తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కు బీజేపీ నేతల వినతి పత్రం....

*వీణ వంక,ప్రభాతవార్త:*

వీణ వంక మండల తహసిల్దార్ కు సోమవారం మండల బీజేపీ అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి



ఇచిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ,వెంటనే స్పందించి ఆసరా పెంపు,పూర్తి స్థాయి రైతు భరోసా,కౌలు రైతులకు 12000 వేలు,మహిళలకు 2500,తులం బంగారం,నిరుద్యోగ భృతి తో పాటు కల్వల ప్రాజెక్ట్ గండి నీ పూడ్చాలని కూడిన డిమాండ్ల తో వినతి పత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి సమ్మీ రెడ్డి,జిల్లా కార్యదర్శి నరసింహరాజు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు బీజేపీ నేతలు ఆదిరెడ్డి,మళ్ళా రెడ్డి, ఎ నగంటి శ్రీనివాస్, ముత్యాల రవీందర్,తిరుపతి రెడ్డి,భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దారు సలాం మసీదులో నూతన మైక్ సెట్ అందించిన కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

దారు సలాం మసీదులో 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ ముస్లిం పెద్దలకు నూతన మైక్ సెట్ ను అందజేశారు. అనంతరం 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు సోదరీమణులు పవిత్రమైన ఉపదీక్షలు ఉంటారని మా హౌసింగ్ బోర్డ్ కాలనీలో కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి పండుగలు చేసుకుంటామని దారు సలాం మజీద్ లో ఏమైనా కోరికలు కోరుకుంటే వెంటనే జరుగుతాయని ఒక నమ్మకం ఉందని అన్నారు. అనంతరం మజీద్ పెద్దలు శ్రీపతి స్వర్ణలత నరేష్ లను పూలమాలలతో శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## జమ్మికుంట మిని లెదర్ పార్క్ ప్రారంభించాలి..

### ఎండి ప్రశాంత్ కుమార్ కు వినతి పత్రం అందజేత

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :*

జమ్మికుంట మినీ లెదర్ పార్క్ వెంటనే ప్రారంభించాలని మలుపు చర్మకారుల వెల్ఫేర్ సొసైటీ సంఘం అధ్యక్షులు ఆరెపల్లి రాజేందర్, ములుగు రాజు ఆదేశాల మేరకు అధ్యక్షులు రామంచ రాజారాం కమిటీ సభ్యులతో కలిసి లిడ్ క్యాప్ ఎండి ప్రశాంత్ కుమార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ఎండి ప్రశాంత్ కుమార్ జమ్మికుంట మినీ లెదర్ పార్కును సందర్శించగా చర్మకారుల అభివృద్ధి కొరకు పార్కును వెంటనే ప్రారంభించాలని అందులో ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించి మాస్టర్ ట్రైనర్స్ కు ఉపాధి పొందేలా చూడాలని వినతి పత్రం అందజేశామన్నారు. ఎండి ప్రశాంత్ కుమార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రారంభించేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి రమేష్ జన్నె కొండయ్య గంగారపు శ్యాము చిట్యాల మొగిలి ఈదునూరి సరోజన మడిపల్లి లక్ష్మి మడిపల్లి సమ్మక్క తోపాటు సభ్యులందరూ పాల్గొన్నారు

# కరాటే మాస్టర్ రమేష్‌కు ఘన సన్మానం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ కరాటే బ్లాక్ బెల్ట్ మాస్టర్ ఇందుర్తి రమేష్ కుమార్ ను కరీంనగర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు జరగగా అందులో కరాటే లో ప్రతిభ చూపిన, కరాటే లో విశేష సేవలు అందించిన కరాటే మాస్టర్లకు సన్మానం నిర్వహించారు. ఇందులో భాగంగా 40 సంవత్సరాలుగా ఒకినవ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో కరాటే నేర్చుకొని బ్లాక్ బెల్ట్ సాధించి ఎన్నో వందల మంది కి కరాటే, నాన్ చాక్ లు నేర్పి, వారిలో ఆత్మస్థైర్యం నింపి కరాటే కు సేవలు అందించిన హుజురాబాద్ బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ ఇందుర్తి రమేష్ కుమార్



ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, " షిహాన్ " సంపత్ కుమార్, వసంత్ కుమార్, పలువురు కరాటే మాస్టర్లు పాల్గొన్నారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ... బాల్యం నుండి కరాటే పై మక్కువతో కరాటే మాస్టర్ సంపత్ కుమార్ వద్ద కరాటే నేర్చుకున్నానని, 1987లో బ్లాక్ బెల్ట్ సాధించి, గత 40 ఏళ్లుగా హుజురాబాద్ ప్రాంతంలో ఎంతో మంది విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చానని అన్నారు. జిల్లా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అనేక బహుమతులు గెలుచుకున్నట్లు తెలిపారు. 2010లో అత్యంత ప్రతిష్టాత్మకమైన మాజీ ప్రధాని పివి నరసింహా రావు " లైఫ్ టైం అఛీవ్ మెంట్ అవార్డు " తీసుకున్నానని, జాతీయ, రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు రమేష్ కుమార్ రిఫరీగా, జడ్జిగా వ్యవహరించానని అన్నారు. కరాటే రమేష్ గా పేరు పొందిన ఆయన ఘన సత్కారం పొందడం పట్ల మాజీ రాజ్యసభ సభ్యులు, కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మికాంత రావు, మాజీ ఎమ్మెల్యే, కిట్స్ సెక్రటరీ, కరస్పాండెంట్ సతీష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్, ఏసిపి వాసంశెట్టి మాధవి, మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్, మాజీ సర్పంచ్ ప్రతాప శ్రీనివాస్, బింగి శ్రీధర్ తదితరులు అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం-- బిజెపి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి నాయకులు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను నిరసన తెలిపి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు పూర్తిగా అమలు కాలేదు అన్నారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికి అమలు కాలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఇప్పటికి పెన్షన్లు మంజూరు కాలేదన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడానికి, పర్యావరణాన్ని కాపాడడానికి హుజురాబాద్ లో ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తూర్పాటి లక్ష్మి దుర్గ, కొలుగూరి సుమలత, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, గంగిశెట్టి రాజు, నరాల రాజశేఖర్, కొలిపాక శ్రీనివాస్, తిప్పబత్తిని రాజు, యాంసాని శశిధర్, అనురాగ్, రోహిత్, గొట్టే రవి, బొరగాల సారయ్య, వెంకటేష్, ఎర్ర శ్రీధర్, రాకేష్, వెంకటేష్, సందీప్, రాజు, అజయ్, శివ, కృష్ణ, రాజశేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కమలాపూర్‌లో బీజేపీ ర్యాలీ - తహసీల్దార్‌కు వినతి పత్రం..

**కమలాపూర్: ప్రభాత వార్త.**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు



చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అనేక హామీలు ఇచ్చిందని, కానీ వాటి అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి ꠰ పథకాన్ని లబ్ధిదారులకు నేరుగా అందజేయకుండా గ్రామపంచాయతీల ద్వారా పంపిణీ చేయడం సరైన విధానం కాదని విమర్శించారు. లబ్ధిదారులకు నేరుగా అందజేస్తే కళ్యాణ లక్ష్మి ꠰ కానుకతో పాటు తులం బంగారం విషయాన్ని ప్రజలు ప్రశ్నిస్తారనే భయంతోనే ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తోందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, నాయకులు, వలిగే సాంబరావు, సారంగపాణి, గోళ్ల తిరుపతి, సుభాష్, అశోక్, రాజ్ మహమ్మద్, రాంబాబు, ప్రభాకర్ రెడ్డి, తిరువతి రెడ్డి, సుందరయ్య, రాజు, సతీష్, రాజేందర్, సురేందర్, సంపత్, రాజు, గుర్రం సురేష్, బోలిన శివ, జైపాల్, రతన్, శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.

## ఆత్మ ఆధ్వర్యములో రైతులకు అవగాహన సదస్సు..

**వీణ వంక,ప్రభాస్తవార్థ:**

వీణ వంక మండలం బొంతుపల్లి గ్రామంలో సోమవారం ఆత్మ ఆధ్వర్యం లో రైతులకు వ్యవసాయంలో మెలకువ లపై అవగాహన సదస్సు నిర్వహి



ంచడం జరిగింది. ఈ సందర్భంగా ఎ డి ఎ సునీత మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం పై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వరి పంట తర్వాత కొయ్య కాళ్లను కాల్చకుండా కలియదునాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బావు సంపత్, ఎ ఓ గణేష్, ఉప సర్పంచ్ చదువు నర్సింహా రెడ్డి తో పాటు వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ క్రీడా పాఠశాల ఎంపికలు పూర్తి

**హుజురాబాద్, ప్రభాత వార్త:**

రాబోయే విద్యా సంవత్సరానికి క్రీడా పాఠశాలకు అర్హులైన విద్యార్థులను క్రీడలను నిర్వహించి విజేతలను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు హుజురాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హుజురాబాద్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన మూడో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు వివిధ అంశాల్లో క్రీడలు నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సమ్మిరెడ్డి, డిఎం శోభారాణి, ఎస్జిఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు రేణుక, పి. రాజు, టి. భాగ్యలక్ష్మి, సిఆర్పి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

## మున్సిపల్ పరిధిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి.. మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట /హుజూరాబాద్, ప్రభాతవార్త :**

జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్స్ మరియు వాటర్ సప్లయ్ సిబ్బందితో సమావేశమైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృశ్య పట్టణ ప్రజలకు నీటి సరఫరా విషయంలో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా ఉండాలంటే



30వార్డులలో చాలా వరకు నల్ల నీరు వృధాగా పోతున్నాయి. కాబట్టి ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటి యజమానికి గని కిరాయిదారు కానీ కలసి నల్ల నీరు వృధాగా పోకుండా డమ్మీలు బిగించుకోవాలని వారికి తెలియపరచాలని తెలిపారు. అలాగే అన్ని కాలి ప్లాట్స్ లో నల్ల కలెక్షన్ ఉన్నవి ఆనల్ల నీరు వృధాగా పోతున్నాయి కాబట్టి వాటిని గుర్తించి డమ్మీలు బిగించాలని తెలియజేస్తూ మెర్జ్ విలేజ్ అయినటువంటి కొత్తపల్లి, ధర్మారం, రామన్నపల్లి మరియు ఆబాది జమ్మికుంటలో కూడా నీటి ఎద్దడి లేకుండా చూడాలని తెలుపుతూ, పట్టణ ప్రజలకు, గృహ యజమానులకు, పురప్రముకులకు, వర్తక, వ్యాపారవేత్తలకు చిన్న విన్నపం పట్టణ ప్రజలకు నీటి సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే మీరు కూడా భాగస్వాములై నల్లలకు డమ్మీలు బిగించి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, 30వార్డుల వార్డు ఆఫీసర్స్ మరియు వాటర్ సప్లయ్ సిబ్బంది పాల్గొన్నారు..

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బిజెపి ఆధ్వర్యంలో నిరసన...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు బైరెడ్డి వెంకటరమణారెడ్డి, బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగులకు యువతి యువకులకు హామీలను విస్మరించడం జరిగిందని అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇల్లు మంజూరు చేయాలని వితంతు వృద్ధులకు పింఛన్లు రైతులకు రైతు భరోసా సన్నవడ్లకు బోనస్ సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ సంపూర్ణంగా నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించిన కళ్యాణ లక్ష్మి ꠰ షాది ముబారక్ లకు 1,00,116/ లతో పాటు తులం బంగారం ఇవ్వాలని అర్హులైన మహిళలకు మహాలక్ష్మి ꠰ పథకం ద్వారా నెలకు రూ 2500/ చెల్లించాలని పత్రికా ముఖంగా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నామని అన్నారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొని నిరుద్యోగ యువతి యువకుల సమస్యలను వితంతు వృద్ధులకు పెన్షన్లను నిరుపేద ఇల్లు లేని వారికి ఇండ్లను మహిళా సమస్యలను రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరి ంచాలని బిజెపి ఇల్లందకుంట మండల శాఖ పక్షాన కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, కొత్త శ్రీనివాస్, ఇంగ్లే ప్రభాకర్, బొమ్మాడి శ్రీధర్ రెడ్డి, తాళ్ల పాపిరెడ్డి, రేణుకుంట్ల కుమార్, మురహరి గోపాల్, ఉప్పు దుర్గయ్య, సామ కర్ణాకర్ రెడ్డి, తుపాకుల సతీష్, పిట్టల రాజు, పలకల కిషన్ రెడ్డి, చిట్ల శ్రీనివాస్, చింతల ఐలయ్య, గుత్తికొండ పవన్, నాగపూరి వంశీ, మాదాసు మొగిలి, ఎలావేణి శ్రీధర్, రాంబాబు, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి వార్త

# బెల్ట్ షాపులు ఆపకపోతే బిజెపి ఆధ్వర్యంలో ధర్నాలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా**

మ్తండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో అక్రమంగా నడుస్తున్న బెల్టు షాపులను ఆపకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ అన్నారు సోమవారం స్థానిక తాసిల్దార్ జగదీశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిలో ఒక హామీ కూడా ఇప్పటివరకు పూర్తి చేయలేదు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి వృద్ధాప్య విధానంతో విద్యార్థుల పింఛన్లు కల్యాణ లక్ష్మి పేదలకు గృహ నిర్మాణ పథకం రైతులకు రైతు భరోసా భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన



భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలి మరియు మండలంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నడుస్తున్నాయని దీంతో యువత మద్యం తాగి చెడిపోవడంతో పాటు ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారని బెల్టు షాపులు నిషేధించాలని కోరారు కిరాణా షాపుల లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బెల్టు షాపులు నడుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉండడం వలన రాత్రి 12 వరకు మధ్యము తాగుతూ రోడ్లపైన పొలాల్లో తాగిన బాటిల్స్ పగలగొడుతున్నారు అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను నిషేధించేందుకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు పిల్లల మర్రి రాములు, బిజెపి నాయకులు దూస సాయి, ఎనగందుల సంతోష్, మర్రి పర్వతాలు, శినవేన కుమార్, నామని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నీటి వేళలో డ్రైవర్ల తోడు

**జూలపల్లి,ప్రభాతవార్త:**

ట్రాక్టర్ డ్రైవర్ల మధ్య ఉండే ఆత్మీయతకు,తోటి కార్మికుడి కుటుంబం పట్ల వారికి ఉన్న బాధ్యతకు ఈ సంఘటన ఒక నిదర్శనంగా నిలిచింది.తమ తోటి డ్రైవర్ నేవూరి రాకేష్ పితృవియోగంతో పుట్టెడు దుఃఖంలో ఉన్నాడని తెలుసుకున్న ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ సభ్యులు,ఆ కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలోనే సోమవారం యూనియన్ తరపున బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం బస్తాను అందజేసి,మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గుజ్జేటి శేఖర్‌తో పాటు కోడూరి రాము, సంగెం వేణుగోపాల్,కట్ల నరేష్, తీగల రమేష్,శిరవేణి ఐలయ్య, తీగల అజయ్,తీగల నరేష్, ఐలవేణి అంజి,శ్రావణ్ పిట్టల తదితరులు పాల్గొని రాకేష్ కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరికొకరు తోడుండటమే నిజమైన బంధమని,తోటి డ్రైవర్ కుటుంబానికి తామంతా ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు భరోసా



ఇచ్చారు.నిరుపేద కార్మిక కుటుంబానికి ఈ చిన్న సాయం ఎంతో ఊరటనిస్తుందని,తోటి డ్రైవర్లంతా కలిసి తీసుకున్న ఈ నిర్ణయం యూనియన్ యొక్క ఐక్యతను,సేవా దృక్పథాన్ని చాటిచెబుతోంది.రాకేష్ తండ్రి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ,ఆ కుటుంబం ఈ బాధ నుండి త్వరగా కోలుకోవాలని సహచర డ్రైవర్లు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# చట్టాలను పాటిస్తూ నేరాల నివారణకు ప్రజలు సహకరించాలి

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:**

చట్టాలను పాటిస్తూ నేరాల నివారణకు ప్రజలు సహకరించాలని పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ కోరారు.పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామంలో పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైబర్ నేరాల నుండి జాగ్రత్తపడాలని అనుమానాస్పద ఫోన్ కాల్స్ ఓటీపీలు లింకులు ఇతరులతో పంచుకోకూడదని వివరించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం హెల్మెట్ వినియోగం అతివేగం నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో మద్యపానం నిషేధం అమలు చేయాలని బెల్ట్ షాపులు నిర్వహించకూడదని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడంపై పోలీసులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



పెద్దపల్లి ఎంపీడీఓ కొప్పుల శ్రీనివాస్, పీహెచ్‌సీ డాక్టర్, పోలీస్ సిబ్బంది, 200 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# యుద్ధం వద్దు ప్రపంచ శాంతి ముద్దు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

యుద్ధం వద్దు ప్రపంచ శాంతి ముద్దు అని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద ధోరణితో ఇరాన్ పై యుద్ధం చేస్తూ వేలాది మందిని బలి తీసుకుంటున్నారని విమర్శించారు. అంతర్జాతీయ విభేదాలను యుద్ధం ద్వారా కాకుండా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. దేశంలో పెరిగిన నిత్యవసర ధరలు గ్యాస్ ధరలను వెంటనే నియంత్రించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విదేశాంగ విధానం విషయంలో రాజీ పడుతోందని విమర్శించారు. శాంతి ప్రియులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, కే కనకరాజు, మణికొండ ఓదెమ్మ, మార్కాపూరి సూర్య, తాళ్లపల్లి లక్ష్మణ్, కౌన్సిల్ సభ్యులు ఆరెపల్లి మానస్ కుమార్, రేణుకుంట్ల రమ, బాలసాని లెనిన్, రాజారత్నం, కల్లెపల్లి నవీన్,



చంద్రగిరి ఉదయ్, నాగరాజు, సుధీర్, శివ, పోలు యాదగిరి, జోగుల రామస్వామి, మాచర్ల లక్ష్మణ్, సుద్దాల అనురాజ్, జూపక రాంచందర్, శనిగరం తిరుమల, రేణుక పాల్గొన్నారు.

## విరాళంగా స్టీల్ పాత్రలు అందజేత

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** రాంపల్లి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటుగా సంగమిత్ర సీడ్స్ కరీంనగర్ యజమానులు స్టీల్ బ్యాంక్ సామాగ్రిని విరాళంగా అందజేశారు. సర్పంచ్ సంపత్ రావు అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభలో ఎంపీడీఓ కొప్పుల శ్రీనివాస్, సీఐ ప్రవీణ్, రూరల్ ఎస్ఐ మల్లేష్ పాల్గొన్నారు. 600 ప్లేట్లు, 600 గ్లాసులు, ఇతర పాత్రలను గ్రామ అభివృద్ధి కోసం కేటాయించడం పట్ల సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించే క్రమంలో ఈ పాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధి పనులపై చర్చించారు.

## బెల్ట్ షాపులపై కలెక్టర్ కు ఫిర్యాదు

**కాల్వశ్రీరాంపూర్. . ప్రభాతవా**

కాల్వ శ్రీరాంపూర్ మండలం తో పాటు పెద్దపెల్లి జిల్లాలో విచ్చలవిడిగా మద్యం షాపులు ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్నాయని సోమవారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేసినట్లు మండలంలోని అంకం పల్లెకు చెందిన బీసీ సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఆకుల వివేక్ పటేల్ తెలిపారు. కొందరు యువకులు మద్యం మత్తులో దొంగలుగా మారుతున్నారని, అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నారని, మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించిన సంఘటనలు కూడా ఉన్నాయని బెల్టు షాపుల వలన మద్యము తాగి ప్రాణాలు కోల్పోతున్నారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి బెల్టు షాపులు నిషేధించాలని, ఈ విషయంపై రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ కూడా ఫిర్యాదున్నట్లు ఆకుల పాఠశాల తెలిపారు. ప్రభుత్వము స్పందించకుంటే బీసీ సంఘం ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై ఉద్యమాలు చేస్తామన్నారు.

## పార్లమెంట్ పోటీలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా**

జ్తిల్లా కేంద్రంలో బాలికల హై స్కూల్ జరిగిన మాకు పార్లమెంట్ పోటీలలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటిప్రథమ స్థానం సాధించి పాఠశాలకు గౌరవాన్ని నిలబెట్టారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య అన్నారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, పార్లమెంటరీ చర్చలపై అవగాహనతో అద్భుతంగా ప్రదర్శన చేసి న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. ఈ మాక్ పార్లమెంట్‌లో పాత్రలు పోషించిన విద్యార్థులు:స్పీకర్: ఎస్. శ్రీవల్లిప్రధాన మంత్రి: జె. జేశ్వంత్ విద్యాశాఖ మంత్రి: బి. హర్షి తప్రతిపక్ష నాయకుడు: ఎన్. సంతోష్ ప్రతిపక్ష ఎంపీ: సాక్షితపాలకపక్ష ఎంపీలు: నిత్య శ్రీ, శశికుమార్ విద్యార్థులను అభినందిస్తూ, వారికి మార్గదర్శకత్వం అందించిన ఉపాధ్యాయులను ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి పాఠశాలకు మరింతపేరుప్రతిష్ఠలతీసుకురావాలని ఆకాంక్షించారు. పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ఖేగోల్డెన్ ఛాన్స్

### 20న జూలపల్లిలో ఎంపిక పోటీలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**

రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలల్లో 2026 27 విద్యా సంవత్సరానికి గాను నాలుగవ తరగతిలో ప్రవేశాల కోసం జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 9:00 గంటలకు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో సరస్వతి తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు 1 సెప్టెంబర్ 2017 నుండి 31 ఆగస్టు 2018 మధ్య జన్మించి ఉండాలని, ఎంపికైన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ కార్డు,బోనఫైడ్ సర్టిఫికేట్,బర్త్ సర్టిఫికేట్,మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్,ఐదు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు,కుల ధృవీకరణ పత్రాల ఒరిజినల్స్‌తో పాటు జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని సూచించారు.అభ్యర్థులకు ఎత్తు,బరువు కొలతలతో పాటు 30 మీటర్ల రన్,స్టాండింగ్ బ్రాడ్ జంప్,610 మీటర్ల షటిల్ రన్,వర్టికల్ జంప్,ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, 1 కేజీ మెడిసిన్ బాల్ పుట్,800 మీటర్ల పరుగు,అలాగే వయస్సు నిర్ధారణ కోసం మెడికల్ టెస్ట్ వంటి ఏడు రకాల పరీక్షలు నిర్వహిస్తారు.ఈ ఎంపికలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి రమేష్ (9490674874), శ్రీనివాస్ (8897654236), మహేందర్ (8179840265)లను సంప్రదించాలని ఎంఈవో సూచించారు.ఉచిత శిక్షణ,వసతితో కూడిన నాణ్యమైన చదువుకు అద్భుత అవకాశం కల్పించాలని వినియోగించుకోవాలి అని కోరారు.

# ప్రజలకు అందుబాటులో సర్కారు వైద్యం

**ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించవద్దు**

**నాణ్యమైన వైద్యానికి కట్టుబడిన రాష్ట్ర సర్కార్**

**మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్**

చొప్పదండి ప్రభాతవార్త:

ప్రజలకు అందుబాటులో సర్కార్ వైద్య సేవలు ఉన్నాయని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ అన్నారు ఈ మేరకు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మెగా హెల్త్ క్యాంపు



నిర్వహించగా రోగుల నుండి విశేష స్పందన లభించింది ఈశిబిరాన్నివారు ప్రారంభించి మాట్లాడారు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వసతులు ఉన్నాయని వీటిని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థిక ఇబ్బందులకు గురికా వద్దని అన్నారు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సలు పొంది ఆర్థిక ఇబ్బందులకు గురికా వద్దని అన్నారు అన్ని రకాల వైద్య పరీక్షలను మన ప్రభుత్వ ఆసుపత్రులలో చేస్తున్నారని పేర్కొన్నారు వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఆధార్ కార్డు వెంట తెచ్చుకొని అన్ని రకాల పరీక్షలను చేయించుకోవచ్చని సూచించారు మహిళలు పురుషులు పిల్లలు అందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని అన్నారు ప్రసూతి సేవలను కూడా పొందాలని కోరారు సహజ ప్రసవాలపై శ్రద్ధ చూపాలని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్ కనమల రాజశేఖర్ వడ్లూరి అనూష శ్యాం కుమార్ గుర్రం సుజిత్ రెడ్డి మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన డాక్టర్ సురేందర్ సి హెచ్ ఓ ఎం వెంకటస్వామి స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వందన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వేణుమాధవ్ కంటి వైద్యానిపుణులు డాక్టర్ మోనిక ఆర్తో వైద్యులు డాక్టర్ రోషన్ కుమార్ డెంటల్ వైద్యులు డాక్టర్ శివ సంతోష్ జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ రవి సూపర్వైజర్ జి శ్రీదేవి పలు రకాల వైద్య సేవ నిపుణులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు

# చొప్పదండి వార్త

## తక్షణమే రైతుబంధు ఎకరానికి 15 వేలు చెల్లించాలి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**

చొప్పదండి ప్రభాతవార్త:



తక్షణమే రైతులకు రైతుబంధు ఎకరానికి 15 వేల రూపాయలను చెల్లించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భక్తుల లక్ష్మీ ్మనారాయణ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి అని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలను నేరవేర్చాలని భారతీయ జనతపార్టీ చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ గారి ఆధ్వర్యంలో తాసిల్దార్ పి నవీన్ కుమార్ కువినతి పత్రం అందజేసిన తర్వాత ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదు తెలిపారుకళ్యాణ లక్షి ్మ పథకం కింద తులం బంగారం ఇవ్వాలని పేర్కొన్నారుమహాలక్షి ్మ పథకం కింద మహిళలకి నెలకి 2500 చొప్పున రెండు సంవత్సరాల గాను 60 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారునిరుద్యోగ భృతి నెలకు 4వేల రూపాయలు చొప్పున రెండు సంవత్సరాల 96 వేల రూపాయలు చెల్లించాలి అని అన్నారు ఆసరా పెన్షన్ 2000 నుంచి 4000 రూపాయలకు తక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గుంట రవి సింగిరెడ్డి భూమిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఉప సర్పంచ్ సాయి కృష్ణ, తోట కోటేష్ విలాసాగరం అంజయ్య, ఎడ్ల సురేష్ జక్కుల అంజయ్య, జొంగోని తిరుపతి గౌడ్, కుక్కల అంజయ్య, దామెర మధుసూదన్ రెడ్డి, గుండె వెంకటేష్ మొగిలి శంకర్, ఐద మారుతి బద్దెనపల్లి లచ్చయ్య, ముని, మేకల రాములు సింగసాని నరేష్ లచ్చయ్య, తిరుపతి, గుంట ఐలయ్య, నెల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

**ఆల్ ఫోర్స్ వార్షికోత్సవంలో మల్యాల సి, ఐ నీలం రవి**

మల్యాల /ప్రభాతవార్త



విద్యార్థులు ఏకాగ్రతతో విద్యనభ్యసించి, సమాజం పట్ల అవగాహన పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మల్యాల సిఐ , నీలం రవి అన్నారు,సోమవారం మల్యాల క్రాస్ రోడ్డు లో గల ఆల్ఫోర్స్ విద్యాసంస్థల "ఫెస్ట్ యాక్ట్" పేరుతో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవంలో విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తో కలిసి పాల్గొని మాట్లాడారు, అల్ఫోర్స్ విద్య సంస్థల్లో విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహం, బోధన పద్ధతులు తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శమని సమాజానికి కృషి చేస్తున్న నరేందర్ రెడ్డి ని ఈ సందర్భంగా సీఐ అభినందించారు, 36 సంవత్సరాలుగా ఉత్తమమైన బోధనలు అందజేస్తూ, విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఆల్ ఫోర్స్ తెలంగాణ రాష్ట్రానికి వన్నె తెస్తుందని , రాష్ట్రంలో ఆల్ ఫోర్స్ బ్రాండ్ అండ్ ట్రెండ్ గా మారిందని పాఠశాల అధినేత నరేందర్ రెడ్డి పేర్కొన్నారు, ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి, కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## ప్రజా పాలనలో ప్రత్యేక వైద్య శిబిరం

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రత్యేక వైద్య శి బిరాన్ని నిర్వహించారు, ఈ సందర్భ ంగా, పీడియాట్రిక్స్, కంటి, ఆర్థోపెడిక్ ప్రసూతి గైనకాలజీ జనరల్ మెడిసిన్ సంబంధించిన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో 306 మంది రోగులను పరీక్షి ంచి మందులను అందజేశారు, మల్యాల వైద్యాధికారి మోనిక ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు సందర్శించారు, ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్య సిబ్బంది పాల్గొన్నారు,

## గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మానం

గంగాధర,ప్రభాత వార్త :



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా సోమవారం గంగాధ మండ్నల రంగారావుపల్లి గ్ర్రామలో గ్రామ పంచాయతీ సిబ్బందికీ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మరియు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిరంతరం శ్రమిస్తున్న సఫాయి కార్మికులు వాటర్ మెన్లను సర్పంచ్ దాసరి శంకరయ్య ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని ఎండనక, వాననక పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, వారిని గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం సిబ్బందికి శాలువాలతో సత్కరించి వారికి అవసరమైన సామగ్రి ని అందజేశారు. ఉప సర్పంచ్ ద్యావ బహద్దూర్ రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి శ్రేణుల నిరసన

మల్యాల /ప్రభాతవార్త



ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏలాగైనా అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో అమలకు యోగ్యం కాని లెక్కలేనన్ని హామీలు ఇచ్చి, అందులో ఆరు గ్యారంటీ ల పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేసిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం వాసుదేవ రెడ్డి విమర్శించారు, బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం మల్యాల తహసిల్దార్ కార్యాలయం ముందు మండల బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లయినా ఆరు గ్యారంటీలను అమలు చేయలేని దౌర్భాగ్యస్థితిలో ప్రభుత్వము ఉందని, మహిళలకు ఒక్క ఫ్రీ బస్సును కల్పించి ప్రతినెల పెన్షన్ రూ, 2500, రూ,500 కే గ్యాస్ సిలిండర్, ఉద్యమకారులకు 250 చదరపు గజాల భూమి, కళ్యాణ లక్షి ్మతో తులం బంగారం ఎగ్గొట్టారని ఘాటుగా విమర్శించారు, ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాణి కి వినతిపత్రం అందజేశారు, కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు

## అంగన్ వాడి సేవలను వినియోగించుకోవాలి

**సర్పంచ్ మడిపల్లి సంజీవ్**

చొప్పదండి ప్రభాతవార్త:

అర్హులైన వారు అందరూ అంగన్ వాడి సేవలను వినియోగించుకోవాలని భూపాలపట్నం సర్పంచ్ మడిపల్లి సంజీవ్అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు ఒకటి రెండు లలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అంగన్వాడి కేంద్రాల నుండి అందిస్తుందని గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు పౌష్టికాహారాన్ని తీసుకొని శరీర ఎదుగుదలను చేసుకోవాలని సూచించారు అంగన్వాడి సూపర్వైజర్ మస్రత్ మాట్లాడుతూ తమ అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మునిగాల నరేష్ గ్రామ కార్యదర్శి ఎండి వహీద్ అంగన్వాడి ఉపాధ్యాయులు బి సంధ్య టి కమల ఏఎన్ఎం బి కనకలక్షి ్మ పలువురు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**రుద్రంగి ప్రభాత వార్త**

:రుద్రంగి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు కర్ణబత్తుల వేణు ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, పెన్షన్ల పెంపు, కళ్యాణ లక్ష్మి మరియు, రైతు భరోసా వంటి పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. బీజేపీ మండల అధ్యక్షులు కర్ణబత్తుల వేణు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైందని, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కల్పనను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. రెవెన్యూ కార్యాలయంలో కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో జరుగుతున్న జాప్యం వల్ల విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గండి శ్రీనివాస్, కార్యదర్శి బలగం శ్రీధర్, మాజీ మండల అధ్యక్షులు అల్లూరి అశోక్ రెడ్డి కార్యదర్శి లౌద్య శ్రీనివాస్, అక్కినపల్లి నర్సయ్య, బాసని దయానందం, మరిపెల్లి దశరథం, రాచకొండ గంగ నరసయ్య, గసికంటి వెంకటి, చెట్పల్లి జనార్ధన్, సోషల్ మీడియా కన్వీనర్ కాసోజు వంశీ, మోతె నితిన్, నెవురి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి

**చందుర్తి ప్రభాత వార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ అన్నారు, బిజెపి చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మోకిలే విజేందర్ ఆధ్వర్యంలో చందుర్తి తాసిల్దార్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు, చందుర్తి మండల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని, రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పేరుక గంగరాజు, మండల కార్యదర్శి బద్దం తిరుమలరెడ్డి, నాయకులు



నరేష్, చింతకుంట సాగర్ ,పాటి సుధాకర్, రాజశేఖర్, చింతకుంట గంగాధర్, పత్తిపాక శ్రీనివాస్, బందెల వెంకటేష్, కూతురు మహేందర్ రెడ్డి, చిర్రం తిరుపతి, సిరికొండ తిరుపతి, తోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని ధర్మారం గ్రామంలో రూ.12లక్షలతో నూతనంగా అంగన్‌వాడీ భవన నిర్మాణానికి సర్పంచ్ మిర్యాలకర్ బాలాజీ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పాషా, నేతలు ఇప్ప రాములు, తదితరులు ఉన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం కావాలి.



**వేములవాడ ప్రభాతవా**

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ గృహాల పురోగతిపై సోమవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మరియు కమిషనర్ సంపత్ కుమార్ వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక గూడు అనేది పేద కుటుంబానికి ఇచ్చే అతిపెద్ద సామాజిక భరోసా అని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే నిధులు సకాలంలో అందేలా చూడాలని, నిర్మాణ దశల్లో వారికి అవసరమైన సాంకేతిక సలహాలు అందిస్తూ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందేలా చూడటమే మన లక్ష్యమని పుల్కం రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీల అమలు కోసం బీజేపీ నేతల వినతి



**వేములవాడ అర్బన్ ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వేములవాడ అర్బన్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం వేములవాడ ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి ముంపు గ్రామాల్లో నిద్రించి, మిడ్ మానేరు నిర్వాసితులకు ఐదు లక్షల నాలుగు వేల రూపాయల పరిహారంతో పాటు పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించడం సరికాదని, వెంటనే నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించకుంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, యువమోర్చా నాయకులు జింక అనిల్, మండల ప్రధాన కార్యదర్శి గుండెకార్ల లక్ష్మణ్, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# స్టోన్ క్రషర్ అనుమతులు రద్దు చేయాలి

**శాయంపేట, మార్చి 16,(ప్రభాతవార్త):**

శాయంపేట మండలం పత్తిపాక గ్రామ శివారులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాని అనుమతులు రద్దు చేయడంతో పాటు కొత్త క్రషర్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వొద్దని పత్తిపాక గ్రామ ప్రజాప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుడుం రాజు, వార్డు సభ్యులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. క్రషర్ నుంచి వెలువడుతున్న దుమ్ము, శబ్ద కాలుష్యం వల్ల గ్రామస్తులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బ్లాస్టింగ్‌ల కారణంగా ఇళ్లకు పగుళ్లు పడుతున్నాయని, పంట పొలాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్రషర్‌పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.






# కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన తాహాసిల్దార్

**చందుర్తి ప్రభాతవా**



చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలను సోమవారం చందుర్తి తహసీల్దార్ భూపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల తరగతి గదులను, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు, అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు, జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆదేశాల మేరకు కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్నసౌకర్యాలను తెలుసుకోవడం జరిగిందని తాసిల్దార్ భూపతి తెలిపారు, తాహాసిల్దార్ వెంట ఆర్ఐ శ్రీనివాస్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కల్పన ఉన్నారు.

# ఎన్గల్ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



**చందుర్తి ప్రభాతవార్త**

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఒకటవ అంగన్వాడి కేంద్రంలో సోమవారం చిన్నారులకు గ్రామ సర్పంచ్ ఆసనిపర్తి శోభారాణి సుధాకర్ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను గర్భవతులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు గడ్డం జ్యోతి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# నాగారం చెరువు కాలువకు అడ్డంగా చెక్కలు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

**రుద్రంగి ప్రభాత వార్త**

:రుద్రంగి మండల కేంద్రంలోని నాగారం చెరువులోకి వెళ్ళే కాలువ పైపులో గుర్తు తెలియని వ్యక్తులు చెక్కలు అడ్డుగా పెట్టి నీరు వెళ్ళకుండా చేసారు. కాలువ నిండుగా ఉండడం గమనించిన ఇరిగేషన్ అధికారులు కాలువను పరిశీలించగా ప్రవహిస్తున్న నీటికి అడ్డుగా పైపులో చెక్కలు ఉండడం గమనించి పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు కాలువ వద్దకు చేరుకొని అడ్డుగా ఉన్న చెక్కలను తొలగించారు. పంట పొలాలు ఎండిపోకుండా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో నాగారం చెరువుకు ఎల్లంపల్లి గోదావరి జలాలు విడుదల చేస్తే ఇలా చేయడం దారుణం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకోక గంట ఇలానే ఉంటే కాలువకు గండిపడి పక్కనే ఉన్న పంటలకు ముప్పు ఉండేదని, ఇలా ఎవరు చేసారో ధర్యాప్తు జరిపి వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు



# అందరి సహకారంతో ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

## ఓడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త ;

మంథని మున్సిపాలిటీని అన్ని రంగాల్లో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి తాము అంకిత భావంతో కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని 11వ వార్డు పరిధిలో గాంధీ చౌక్ లో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ దంపతులతో పాటు, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్ ఎల్లంకి వంశీ లకు గాంధీ చౌక్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఏలాంటి అవినీతి లేకుండా పరిపాలన సాగించనున్నామని ఆయన అన్నారు. ఇంటి పర్మిషన్ల కు, ఇంటి నిర్మాణాలకు ఇతరత్రా పనులకు మున్సిపల్ లో గాని కౌన్సిలర్లు గాని ఇలాంటి డబ్బులు ఇవ్వవద్దని అవినీతి రహితంగా



తమ పరిపాలన ఉంటుందని ఆయన అన్నారు. గాంధీ చౌక్ ప్రాంతం నుండీ తన రాజకీయ జీవితం ప్రారంభమైందని ఈ ప్రాంత ప్రజలు తమ కుటుంబ సభ్యునిగా నన్ను ఆదరించారని అన్నారు. గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి భవనానికి బోర్వెల్ మంజూరు చేయడంతో పాటు ఇక్కడ ఎలాంటి అభివృద్ధి పనుల కైనా తాను ముందుండి పని చేస్తానని అన్నారు. రాబోయే వినాయక చవితి ఉత్సవాలను గాంధీచౌక్ లో ఘనంగా నిర్వహించుకుందామని దీనికి అందరు సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. అదేవిధంగా రాబోయే సంవత్సరంలో గోదావరి పుష్కరాలు జరుగ నున్నాయని ఈ పుష్కరాలకు వివిధ ప్రాంతాల నుండి లక్షలాదిమంది మంది భక్తులు గోదావరికి వస్తారని గాంధీచౌక్ నుండి వాలంటీర్ గా పని చేయడానికి అందరు ముందుకు రావాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో పట్టణంలోని కూరగాయల మార్కెట్ సుందరంగా తీర్చి దిద్దుతామని అదే విధంగా ప్రధాన వ్యాపార కూడలి ఐన గాంధీ చౌక్ లో ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఈ ప్రాంతాన్ని అందంగా తీర్చి దిద్దుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి గాంధీ చౌక్ ఉత్సవ సమితి సభ్యులు కొమురోజు మారుతి అధ్యక్షత వహించగా ఉత్సవ సమితి అధ్యక్షుడు కొమురోజు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాంకుమార్, మహిళా సభ్యురాలు రేపాల ఉమా దేవి, సీనియర్ సభ్యుడు సిరిపురం వెంకటేశం తో పాటు సభ్యులు కొమురోజు శ్రీనివాస్, ఒలాల అశోక్, సిరిపురం రమేష్, గుడిమల్ల కుమార్, కోమురోజు మధుకర్, వేణు, సిరిపురం కుమార్ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ప్రభుత్వ పాఠశాలకు సోలార్ వెలుగులు



మంథని రూరల్ ప్రభాతవార్త ;

మంథని మండలంలోని కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రెన్యూ ఫౌండేషన్ సహకారంతో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారుగా రూ. 6 లక్షల విలువచేసే లైటింగ్ లైఫ్స్ ప్రాజెక్టు ద్వారా 7.5 కిలోవాట్స్ రూఫ్ టాప్ సిస్టం సోలార్ ప్యానెల్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి పాఠశాలలకు అందించనున్నారు . సోమవారం దీనికి సంబంధించిన ప్రొసిడింగ్ పేపర్లు సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ కు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గాదె దివ్య సంజీవరెడ్డి వార్డు సభ్యులు ముసుకుల కృష్ణవేణి కావటి రజిత వంగలకీర్తన రామగిరి సంపత్ పంచాయతీ సెక్రెటరీ మధుకర్ ఈ ప్రాజెక్టు ఆఫీసర్ బి ప్రేమ్ చందు పాల్గొన్నారు

## పెండింగ్ ఉన్న బిల్లులు త్వరితగతిన పూర్తి చేయాలి

రామగిరి ప్రభాత వా

202526 ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్దిరోజులు మాత్రమే ఉన్నాయని అకౌంటింగ్ వరంగా పెండింగ్ ఉన్న బిల్లు లను త్వరితగతిన పూర్తిచేయాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. సోమవారం జిఎం కార్యాలయం నందు నిర్వహించిన సమీక్ష సమావేశానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిజిఎం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ సీ.జే.సురేఖ అకౌంట్స్ పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలను, పెండింగ్ లో ఉన్న బిల్లులు, చేయవలసిన పనులను వివిధ గనుల, విభాగాల అధిపతులకు , అధికారులకు, ఉద్యోగులకు వివరించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగియడానికి కొద్దిరోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని అకౌంట్స్, రికవరీలు, మొదలగునవి సరిచూసుకొని పెండింగ్ లేకుండా పూర్తిచేయాలని, వివిధ గనుల, విభాగాల నుండి పంపించవలసిన బిల్లులను, సమాచారాన్ని



త్వరగా పంపించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఓటుజిఎం బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు కాశీవిశ్వేశ్వర రావు, రాజేంద్ర కుమార్, జనార్ధన్ రెడ్డి, సుదర్శనం, ఐలయ్య , షబ్బీరుద్దీన్, ఉదయ్ భాస్కర్, చంద్ర శేఖర్, పావయ్య తో పాటు ఇతర వివిధ గనుల, విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్స్ కు సన్మానం



మంథని రూరల్ ప్రభాతవార్త ;

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కన్నాల గ్రామపంచాయతీలో సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో మల్టీ పర్పస్ వర్కర్స్ కు సన్మానం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే మల్టీపర్పస్ వర్కర్స్ ను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు ఈ కార్యక్రమంలో కన్నాల ఉపసర్పంచ్ దివ్య సంజీవరెడ్డి వార్డు సభ్యులు ముసుకుల కృష్ణవేణి కావటి రజిత సందీప్ యాదవ్ రామగిరి సంపత్ వంగల కీర్తన పంచాయతీ సెక్రెటరీ మధుకర్ పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జునస్వామి ఆలయ చైర్మన్‌గా తీగల



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయ చైర్మన్‌గా తీగల రాజేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా కట్టెకోళ్ళ మల్లయ్యను గ్రామస్తులందరూ ఏకాభిప్రాయంతో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ తీగల రాజేశ్వరరావు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి చైర్మన్‌గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, గ్రామస్తులందరి సహకారంతో ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

## జిల్లా స్థాయి పోటీల్లో పారుపల్లి విద్యార్థుల ప్రతిభ



ముత్తారం, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన పిఎంశ్రీ స్కూల్స్ జిల్లా స్థాయి పోటీల్లో ముత్తారం మండలం పారుపల్లి ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ చూపారు. సోమవారం జరిగిన వివిధ విభాగాల పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో రెండు ప్రథమ స్థానాలను, ఒక ప్రోత్సాహక బహుమతిని సాధించి సత్తా చాటారు. బి. వర్షిత్ జనరల్ నాలెడ్జ్ విభాగంలో మొదటి స్థానం, కె. ఆకాంక్ష స్టోరీ టెల్లింగ్‌లో మొదటి స్థానాన్ని సాధించారు. ఎన్.ఆరాధ్య స్పెల్ బీ విభాగంలో ప్రోత్సాహక బహుమతిని అందుకున్నారు. సోమవారం ఎంఇఓ హరిప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోళపు సదానందం, గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్, ఎసఎంసీ చైర్మన్ నీలం శోభ విద్యార్థులను అభినందించారు.

## లైన్ గడ్డ బొక్కల వాగు కట్ట పై పారిశుధ్యం

మంథని ప్రభాతవార్త ;



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా సోమవారం మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో లైన్ గడ్డ, బొక్కల వాగుకట్ట పై ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముండ్ల పొదలు తొలగించి మురికి కాలువలు, రోడ్లను శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు ప్రజలు చెత్తను బయట పడి వేయకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సానిటేషన్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు ప్రవంతి, ఎల్లంకి వంశీధర్, కాంగ్రెస్ నాయకులు సమ్మయ్య, ఎరుకల రమేష్ ,వేముల సమ్మయ్య తో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో జూనియర్ అసిస్టెంట్ మృతి

## నివాళులర్పించిన రెవెన్యూ అధికారులు

రామగిరి ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా రామగిరి మండల తాసిల్దార్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎరబాటి సాకేత్(34) సంవత్సరాలు ఆదివారం రాత్రి కరీంనగర్ లోని తన గృహంలో బ్రెయిన్ స్ట్రోక్ తో హఠాత్తుగా మరణించినారు. మృతుడు సాకేత్ స్వస్థలం పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందినవాడు. మృతుడు సాకేత్ కు ఏడాది క్రితమే



వివాహమైంది. బ్రెయిన్ స్ట్రోక్ తో సాకేత్ మృతి చెందడంతో రామగిరి తాసిల్దారి పర్సొంది సుమన్ తో పాటు రెవెన్యూ సిబ్బంది తరలి వెళ్లి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదంటూ బిజెపి నిరసన



**ధర్మపురి,ప్రభాతవార్త.**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయడం లేదంటూ స్థానిక బిజెపి నాయకులు తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మహిళలకు ప్రతి నెల రూ.2500 చొప్పున చెల్లిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదని,రూ.500 కు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం లేదని విమర్శించారు.రైతు భరోసా విషయంలో సైతం అనేక కొర్రీలు పెడుతూ రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు.అలాగే రూ.4 వేలకు పెన్షన్ ను పెంచుతామని చెప్పి ఇంతవరకు పెంచలేదని, గృహ జ్యోతి పథకం సైతం నామమాత్రంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ తహసిల్దార్ తిరుపతి నాయక్ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుమ్మరి తిరుపతి,గాజు భాస్కర్,పిల్లి శ్రీనివాస్, బెజ్జారపు లవన్ కుమార్,ప్రభాకర్, సత్యనారాయణ,మాధవ్, కిరణ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కళారత్న నేషనల్ అవార్డ్ అందుకున్న నక్క పోచ రాజయ్య ( నక్క రాజు)



**బుగ్గారం ప్రభాతవార్త**

:జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన నక్క పోచ రాజయ్య (నక్క రాజు) ఆదివారం సాయంత్రం తిరుపతి లోని జి.ఎస్.కె.ఆర్. భవన్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా "కళారత్న నేషనల్ అవార్డ్" అందుకున్నారు.బహుజన జాతీయవాది కాన్షీరామ్ జయంతి సందర్భంగా తిరుపతిలో 18వ జాతీయ స్థాయి సాహితీ వేత్తల సదస్సు, అవార్డుల ప్రధానోత్సవ సభను బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.దాదాపు గత రెండు దశాబ్దాలుగా నక్క పోచ రాజయ్య (నక్క రాజు)చేస్తున్న కళా ప్రదర్శనలు, ఆధ్యాత్మిక, ఉద్యమ కళా ప్రదర్శనలు, 24 గంటల నిర్విరామ గాన స్వరాభిషేకం, తెలంగాణ ఉద్యమ కారునిగా అందించిన ఉద్యమ కార్యక్రమాలు, నేటికీ సమాజ హితం కోసం ఆయన చేస్తున్న ప్రజా అవగాహన కార్యక్రమాలను, సదస్సులను, యువత గంజాయి, డ్రగ్స్ లకు అలవాటు పడుతున్న నేపథ్యంలో వాటి నివారణ కోసం సదస్సులు, మహిళలకు, బాలికలకు భరోసా లాంటి కార్యక్రమాలను నిర్వహించడం లాంటి అతని గొప్ప కలలను గుర్తించి ఈ "కళారత్న నేషనల్ అవార్డ్" అందించడం జరిగిందని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి తదితర రాష్ట్రాల డెలిగేట్స్ తో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధులు, పలువురు ప్రముఖులతో పాటు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటి మెంబర్ డా.దరువు ఎల్లన్న, తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ విష్ణు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కనుకుట్ల విజయ కుమార్,ప్రముఖ అంబేద్కరిస్ట్ ఉద్యమ నాయకులు మామిడిపల్లి బాపన్న, ప్రముఖ రచయిత, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.డి.వెంకమ్మ, కేరళ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కళారాణి, తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి రాజేషన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఎన్. వర ప్రసాద్ లతో పాటు వివిధ రాష్ట్రాల, జిల్లాల బాధ్యులు, జాతీయ అవార్డుల సెలెక్షన్ కమిటి సభ్యుడైన సేవా రత్న అవార్డు గ్రహీత, ప్రముఖ ఉద్యమ కారులు చుక్క గంగారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువ సబర్మతి యూత్ ఆధ్వర్యంలో చెత్త బుట్టల ఏర్పాటు



**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని తొమ్మిదవ వార్డు (కుర్మపల్లె)లో యువ సబర్మతి యూత్ ఆధ్వర్యంలో 20 చెత్త బుట్టలను ఏర్పాటు చేశారు. వార్డు శుభ్రతను కాపాడడం లక్ష్యంగా ఈ చెత్త బుట్టలను ఏర్పాటు చేసినట్లు యువ సబర్మతి యూత్ సభ్యులు తెలిపారు.బహిరంగ ప్రదేశాలు, డ్రైనేజీలలో చెత్తను వేయడం వల్ల నీరు నిలిచి దోమలు పెరిగి ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులు చెత్తను శుభ్రం చేయడంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటారని అందుకే ప్రజలు చెత్తను బహిరంగ ప్రదేశాలు, డ్రైనేజీ లలో వేయకుండా చెత్త బుట్టలను వినియోగించాలని కోరారు.యువ సబర్మతి యూత్ సభ్యుడు వేల్పుల రాము చెత్త బుట్టలను అందజేశారు. కాలనీ పరిశుభ్రత కోసం చెత్త బుట్టలను అందించిన రామును మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రవీందర్ రావు, మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) ప్రదీప్ అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవలో యువత ముందుండాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువ సబర్మతి యూత్ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బిజెపి మండలాధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు మర్రిపల్లి సత్యం, గంగల కొమురెల్లి, చింతకింద అనసూయ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని పేర్కొన్నారు, హామీల అమలు చేయాలని నయాబ్ తాసిల్దార్ లాస్య శ్రీ కి మండల నాయకులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య , ప్రజా ప్రతినిధులు ఉప సర్పంచ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కాకాల సతీష్ ,వార్డు సభ్యులు కడారి రాజిరెడ్డి, కూన కుమార్, మండల ఉపాధ్యక్షులు కోట మల్లేశం ,మండల కార్యదర్శి కడారి జనార్ధన్, బీజేవైఎం మండల ప్రెసిడెంట్ జక్కుల హరీష్, ఎస్సీ మోర్చా మండల ప్రెసిడెంట్ తడగొండ శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు శేపూరి సురేష్, కూన సాగర్ , పాలోజి శ్రీరామ్, బూత్ అధ్యక్షులు నిఖిల్ గౌడ్, బీరయ్య ,రాజేశం తదితరులు పాల్గొన్నారు

## తుంగతుర్తి ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం.

**ధర్మపురి,ప్రభాతవార్త**



.ఆశీర్వచన కార్యక్రమంలో బాగంగా ఈ నెల 12న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ బ్రాహ్మణుల గురించి చేసిన వ్యాఖ్యల పట్ల స్థానిక బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ సదరు ఎమ్మెల్యే హిందూ సమాజాన్ని కించపరిచారని, తక్షణమే బ్రాహ్మణ సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి, పిల్లి శ్రీనివాస్,ఒరుగంటి చంద్రశేఖర్, బెజ్జారపు లవన్ కుమార్,ప్రభాకర్ సత్యనారాయణ,మాధవ్,యువ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలందించాలి..

### ఘనంగా వేద కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.**

**సూర్యాపేట,మార్చి 16 (ప్రభాత వార్త) :**

నాణ్యమైన వైద్య సేవలు అందించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో ప్రముఖ వ్యాపారవేత్త గుర్రం సత్యనారాయణ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ గా నెలకొల్పిన వేద కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కేంద్రం ఏర్పాటుతో సూర్యాపేట విద్య, వైద్య, వ్యాపార హబ్‌గా మారిందన్నారు. పేదలకు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని వసతులతో ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వసతులతో మెరుగైన సేవలందించి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఉప్పల ఆనంద్, డాక్టర్లు సాయి కుమార్ రెడ్డి, ప్రవళిక రెడ్డి, మాజీ జెడ్పిటిసి జీడిబిక్షం, తదితరులు పాల్గొన్నారు.

**మెరుగైన సేవలందించాలి.**

**ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి.**

రోగులకు మెరుగైన సేవలందించాలని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, ప్రముఖ వ్యాపార వేత్త సంకినేని కృష్ణారావులు అన్నారు. విద్యానగర్ చౌరస్తాలో ఉన్న వేద కిడ్నీ స్పెషాలిటీ ఆసుపత్రిలో పలు సర్జరీలకు సంబంధించిన థియేటర్ రూమ్ లను ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి దిలీప్ రెడ్డి, అయూబ్ ఖాన్, గునగంటి హేమ సతీష్, చింతమల్ల రమేష్, ధరావత్ వీరన్న నాయక్, రాచకొండ శ్రీను, రాంబాబు, అబ్దుల్ రహీం, వాసుదేవ రావు, నాగెల్లి అరుణ్ కుమార్ తో పాటు జిల్లాలోని ప్రముఖ వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళులు

**హసన్ పర్తి, మార్చి 16, ప్రభాతవార్త.**

తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం గాంధీజీ ప్రసాదించిన సత్యాగ్రహం, ఆత్మనిగ్రహం, చిత్తశుద్ధి, క్రమశిక్షణే ఆయుధాలుగా అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ఆత్మార్పణ ద్వారా ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు పొట్టి శ్రీరాములుయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు అన్నారు.హసన్ పర్తిలోని స్థానిక లక్ష్మి ఫంక్షన్ హాల్లో వాసవి క్లబ్ అధ్వర్యంలో నాగమల్ల మాధవ శంకర్ అధ్యక్షతన జరిగిన అమరజీవి 125 వ జయంతి వేడుకలకు రాజేశ్వర్ రావు విచ్చేసి ముందుగా అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ ఆ మహనీయుని త్యాగానికి గుర్తుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల స్థలం కేటాయించి 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఈ రోజు ఆవిష్కరించడం, స్మృతివనం, మెమోరియల్ బిల్డింగ్, మ్యూజియం, మినిథియేటర్, ఆడిటోరియం ఏర్పాటునటరాజ్, గౌరిశెట్టి వెంకన్న, అనుగం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టండికలెక్టర్ చిత్రా మిశ్రా

<u>*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*</u>

సమస్యల పరిష్కారం కోసం ఎంతో దూరం నుంచి ప్రజావాణికి వచ్చి విన్నవించే బాధితులకు అధికారులు అండగా నిలవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి టాప్ ప్రయారిటీ ఇవ్వాలని సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి కలెక్టర్ వినతి పత్రాలను స్వీకరించారు. బాధితులు చెప్పిన సమస్యలను ఆలకించారు.. వెంటనే పరిష్కారం అయ్యే దరఖాస్తులపై సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమయం తీసుకునే దరఖాస్తులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. దరఖాస్తులను ఓపిగ్గా పరిశీలిస్తూ సమస్యలు ఆలకిస్తూ బాధితుల్లో జిల్లా కలెక్టర్ భరోసా నింపారు. వృద్ధులు దివ్యాంగుల వద్దకే కలెక్టర్ స్వయంగా వెళ్లి దరఖాస్తులను స్వీకరించారు. వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 290 దరఖాస్తులు వచ్చాయి. ఇటీవల బాధ్యతలు తీసుకున్న కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని సరికొత్తగా నిర్వహిస్తున్నారు. ప్రజావాణి దరఖాస్తులపై అధికారులకు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్,హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయనున్న జీవన్ రెడ్డి ?

**ఈనెల 25 న బహిరంగ సభ ఏర్పాటు చేసి పార్టీ పదవులకు రాజీనామాలు?**

**బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం**

**జగిత్యాల లోని జీవన్ రెడ్డి ఇంటికి కేసీఆర్ లేదా కేటీఆర్ వస్తారని సోషల్ మీడియాలో ప్రచారం**

**ఇంటి ముందర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీల తొలగింపు**

**ఒక జీవన్ రెడ్డి ఫోటోతోనే ఉగాది శ్రీరామనవమి శుభాకాంక్షల తో ఫ్లెక్సీ ఏర్పాటు**

**జిల్లాలో చర్చనీయాంశంగా మారిన కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా**

**బిఆర్ఎస్ పార్టీలో చేరడం అనే విషయాలు..**

<u>*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*</u>

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కే రాజీనామా చేస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. ఈనెల 25న ఓ ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ ఏర్పాటు చేసి పార్టీ పదవులతో పాటు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో సేవలు చేసిన సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యేగా మంత్రిగా ఎమ్మెల్సీగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేయడంతోపాటు పార్టీ బలోపేతానికి తన వంతు కృషిగా కార్యకర్తలకు అండగా ఉంటూ గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి బలోపేతం అద్వేయంగా పనిచేసినాడు. మొన్న జరిగిన 2023 శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ మంత్రి జీవన్ రెడ్డి పోటీ చేయగా టిఆర్ఎస్ పార్టీ నుండి సంజయ్ కుమార్ పోటీ చేశాడు ఎన్నికలలో జీవన్ రెడ్డి ఓడిపోగా సంజయ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు కొన్ని రోజుల అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలియడంతో ఇట్టి విషయాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని అధిష్టానానికి కరకండిగా చెప్పాడు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం పట్టించుకోకుండా మాజీ మంత్రి జీవన్ రెడ్డికి తెలియకుండానే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కాండవ కప్పుకున్నాడు. అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీతో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చెపుతుండగా ఈ విషయాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించి నిరాశకు గురయ్యాడు. అప్పటినుండి జగిత్యాల నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల కోసం జీవన్ రెడ్డి కార్యకర్తల పేర్లు పంపించగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధిష్టానానికి కొందరి కార్యకర్తల పేర్లు పంపించడంతో ఇద్దరి మధ్యన ఎవరికి నామినేట్ పదవులు రాకపోవడం అధిష్టానం ఇద్దరు విషయంలో ఎవరికీ ఎలాంటి పదవులు ఇవ్వకుండానే కాలయాపన చేయడం జరుగుతుంది.మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి నాకే 50 కౌన్సిలర్ టికెట్లు కావాలని తెలుపగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నాకు కావాలని తెలపడం ఇద్దరి మధ్యన టికెట్ల విషయం అయితే తీవ్ర పోటీ జరగగా అధిష్టానం సంజయ్ కుమార్ కి ఎక్కువ టికెట్లు కేటాయించింది, దీంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి తీవ్ర అసహనాన్ని గురువు కావడం గతంలో మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన వారితో స్వతంత్రులుగా పోటీ చేయించడం వారిలో కొందరు గెలవడం జరిగింది. అధిష్టానానికి తను చెప్పిన వారికే మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలని తెలుపగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నేను తెలిపిన పేరుని మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలని తెలపడంతో చివరికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపిన వ్యక్తి సమీండ్ల వానికి మున్సిపల్ చైర్మన్ పదవి అధిష్టానం కేటాయించడంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి నిరాశకు గురయ్యాడు. అప్పటినుండి మాజీ మంత్రి జీవన్ రెడ్డి నేను కాంగ్రెస్ పార్టీలో ఉండాలా వద్దా నన్ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించడం లేదని పార్టీలో ఎలా కొనసాగాలంటూ తీవ్ర నిరాశకు గురైనాడు. అప్పటినుండి కాంగ్రెస్ అధిష్టానం ఎలాంటి సంప్రదింపులు గాని మొన్న జరిగిన రాజ్యసభ స్థానంలో జీవన్ రెడ్డి పేరు కేటాయించకపోవడంతో పాటు కాంగ్రెస్ అధిష్టానం జీవన్ రెడ్డి విషయంలో పట్టించుకోకుండా ఉండడంతో తీవ్ర నిరాశ గురై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని తన దగ్గర మిత్రులతో తెలపడంతో పాటు ఈనెల 25న ఓ ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ ఏర్పాటు చేసి పార్టీ పదవులకు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు సమాచారం అనంతరం బిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ లేదా కేటీఆర్ జగిత్యాల కు వచ్చి జీవన్ రెడ్డిని కల్వనున్నట్లు పార్టీలో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో తీవ్రంగా ప్రచారం జరుగుతుంది అంతేకాకుండా గతంలో జీవన్ రెడ్డి ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కార్యకర్తలు తొలగించివేసి జీవన్ రెడ్డి ఒక్కడి ఫోటో తోనే ఉగాది శ్రీరామ శుభాకాంక్షలు తో నూతన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కాగా ఈ మార్చి నెలలోనే జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం అనేవి జరిగిపోతాయి అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా 40 సంవత్సరాలు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతం చేయడంతో పాటు నియోజక వర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశాడని కాంగ్రెస్ పార్టీకి రాజనామా చేసి వెళ్లిపోవడంతో నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోయా అవకాశాలు ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.




## భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

**- స్వామివారిని దర్శించుకున్న 60వేల మంది భక్తులు**

<u>వేములవాడ, ప్రభాతవార్త:</u>

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర భీమేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.



వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 5గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. గండా దీపంలో నూనె పోశారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వత్రాల్లో పాల్గొన్నారు. 60వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రాజన్న ఆలయంలో ఈ నెల 19 నుంచి 27 వరకు శ్రీ రామనవమి ఉత్సవాలు

**- 27న రాముని లగ్గం**

**- దీపాల కాంతుల్లో వెలుగులీనుతున్న రాజన్న, భీమన్న ఆలయం**

<u>వేములవాడ, ప్రభాతవార్త:</u>

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భీమేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 19 నుంచి 27 వరకు శ్రీ రామ నవమి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. మార్చి 19వ తేదీ నుంచి ప్రారంభమైన ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు 27వ తేదీ వరకు జరుగుతాయి. ఈ నెల



27న రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. కళ్యాణాన్ని తిలకించేందుకు జోగినులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు. రాజరాజేశ్వర స్వామి ఆలయం 76 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నందున శివార్చన వేదిక వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపంలో కళ్యాణ తంతు జరుగుతుంది. ఉగాది రోజున ఉదయం 8గంటల నుంచి స్వస్తి పుణ్యాహవచనం, రుత్విగ్వరణం, పరివార దేవతలకు ప్రత్యేక పూజలు చేస్తారు. 10గంటల 40 నిమిషాలకు పంచాంగ పూజ, సాయంత్రం 4గంటలకు పంచాంగ శ్రవణం, పండితులకు సన్మాన కార్యక్రమం ఉంటుంది. రాత్రి 8గంటలకు స్వామివార్లను పెద్ద సేవలపై ఊరేగిస్తారు. 27న ఉదయం 11గంటల 59 నిమిషాలకు అభిజిత్ లగ్న ముహూర్తమున స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. సాయంత్రం పూర్ణాహుతి, రథోత్సవం, వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి.

## రంజాన్ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని

<u>*హుజురాబాద్, ప్రభాత వార్త:*</u>

రంజాన్ పండుగను పురస్కరించుకొని 4వ వార్డులోని మసీదు వద్ద ఏర్పాట్లను సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని సందర్శించి పరిశీలించారు. పలు సూచనలు, సలహాలు మున్సిపల్ సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, ఎండి. షాదిక్, ఖదీర్, ఇమ్రాన్, అజ్జు, సలీం, సమీర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న ఫోన్ ని బాధితునికి అప్పగించిన జూలపల్లి పోలీసు

జూలపల్లి,ప్రభాతవార్త:




జూలపల్లి స్టేషన్ పరిధిలో కాచాపూర్ గ్రామానికి చెందిన కళ్యాం తిరుపతి రెడ్డి అనే వ్యక్తి ఫోన్ పోగొట్టుకోవడం తో జూలపల్లి పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి సోమవారం జూలపల్లి పోలీసు వారు బాధితునికి ఫోన్ ని అందజేయనైనది. ఈ సందర్భంగా జూలపల్లి పోలీసు వారు మాట్లాడుతూ.... ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్, అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి.

## యూజీడీ పనుల్లో అవినీతి ఆరోపణలు.. బిల్లులు నిలిపివేయాలని డిమాండ్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులపై అవినీతి ఆరోపణలు వెలుగుచూశాయి. ఈ పనులపై సమగ్ర విచారణ జరిపి, విచారణ పూర్తయ్యే వరకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా నిలిపివేయాలని సిపిఐ 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓకు ఆయన వినతిపత్రం అందజేశారు. రామగుండం కార్పొరేషన్‌కు వచ్చిన ట్రాన్స్‌ఫర్ డ్యూటీ ఫండ్స్‌లోని రూ.13.70 కోట్లను అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం ఏడు ప్యాకేజీలుగా టెండర్లకు పిలిచినట్లు సూర్య తెలిపారు. అయితే స్థానిక కాంట్రాక్టర్లు సిండికేట్‌గా మారి కేవలం 0.5 నుంచి 1.5 శాతం వరకు మాత్రమే లెస్ పర్సంటేజ్‌తో పనులను దక్కించుకున్నారని ఆయన ఆరోపించారు. ఇది అధికారులు–కాంట్రాక్టర్లు కుమ్మక్కైన పరిస్థితిని సూచిస్తోందని వ్యాఖ్యానించారు. టెండర్ నిబంధనల ప్రకారం యూజీడీ నిర్మాణంలో ఆర్‌సీసీ పైపులు వినియోగించి నాణ్యత ప్రమాణాలతో పనులు చేయాల్సి ఉండగా, కొన్ని చోట్ల మట్టి పైపులు వాడుతూ నాసిరకం నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. డ్రైనేజీ చాంబర్ల నిర్మాణంలో కూడా నాణ్యత లోపాలు ఉన్నాయని తెలిపారు. ఇంకా, సి.డి.ఎం.ఏ నిబంధనల ప్రకారం ట్రాన్స్‌ఫర్ డ్యూటీ ఫండ్స్‌ను ప్రధానంగా కార్మికుల జీతభత్యాలు లేదా అత్యవసర మున్సిపల్ అవసరాలకు వినియోగించాల్సి ఉండగా, వాటిని యూజీడీ పనులకు మళ్లించడం ప్రశ్నార్థకమని ఆయన అన్నారు. ఈ వ్యవహారంలో కార్పొరేషన్‌కు, ప్రభుత్వానికి ఆర్థిక నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి యూజీడీ పనులపై క్వాలిటీ కంట్రోల్ విభాగంతో సమగ్ర తనిఖీలు నిర్వహించి, అవినీతిలో పాలుపంచుకున్న అధికారులు, కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూర్య కోరారు. అలాగే విజిలెన్స్ విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత బిల్లులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విచారణకు ముందే బిల్లులు చెల్లిస్తే సంబంధిత అధికారులు భవిష్యత్తులో శాఖాపరమైన, న్యాయపరమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ముస్లిం ప్రార్థనలకు అనుకూలంగా ఈద్గా కబ్రస్థాన్ చదును

.... సుల్తానాబాద్,ప్రభాతవార్త:

స్థానిక ఈద్గా కబ్రస్థాన్ ను శుభ్రపరిచి చదును చేయించారు 9వ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్. సోమవారం జేసీబీ బ్లేడ్ బండితో కబ్రస్థాన్ ప్రాంతాన్ని చదును చేయించి, మున్సిపల్ సిబ్బంది ద్వారా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. కౌన్సిలర్ పభాకర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలు పెద్ద సంఖ్యలో ప్రార్థనల్లో పాల్గొంటారని తెలిపారు. ఈద్గా కబ్రస్థాన్ పరిసరాలను శుభ్రపరిచి, చదును చేయించామని చెప్పారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఆనందంగా జరుపుకోవాలని, కఠిన ఉపవాస దీక్షలో ఉండి అల్లాను ప్రార్థించడం వల్ల ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు కలుగుతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కబ్రస్థాన్ అధ్యక్షుడు పహీమ్, ఉపాధ్యక్షుడు నయీమ్, సభ్యులు సంధాని, బాబర్, మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జనగణన 2027 కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జనగణన 2027 హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్ అంశాలపై అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు. భవిష్యత్తు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికకు గణాంకాలు కీలకమని, ఈ ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. మార్చి 16 నుండి 18 వరకు సాగే ఈ శిక్షణలో డేటా సేకరణ, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం పారదర్శకంగా, ఖచ్చితంగా జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మండల, మున్సిపల్ అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో గాయత్రి విద్యానికేతన్ సత్తా



పెద్దపల్లి, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కొత్తపల్లి ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. మార్చి 15న జరిగిన ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు పలు పతకాలను సాధించారు. ఎన్. సాద్వి జెస్సి, జె. సాత్విక్, శ్రీయన్, సన్యూ జనత్ నాలుగు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. అలాగే ఎన్. సాన్వి జెస్సి, పి. సహస్ర, పి. సాయి వర్షిత్ మూడు రజిత పతకాలు, ఎం. సుప్రత్, ఏ. రీతిక్, జి. ప్రతిక్షి, జె. సహస్ర, బి. ఆరాధ్య, శ్రీ ఆధ్య ఆరు కాంస్య పతకాలను గెలుచుకున్నారు. విజేతలకు రాష్ట్ర కరాటే వైస్ ప్రెసిడెంట్, ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు కె. వసంత్ కుమార్ మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల క్రీడా స్ఫూర్తిని, క్రమశిక్షణను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, కరాటే కోచ్ ప్రవీణ్, పీఈటీలు అజయ్ కుమార్, మంజుల పాల్గొన్నారు.

## మార్చి 24 లోపు స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

~పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తులు సమర్పించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం 202526 వార్షిక ప్రణాళిక కింద జిల్లాకు 4 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో 228 యూనిట్లను కేటాయించిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా 100 టూ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 71 త్రీ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 15 సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ సెట్లను మంజూరు చేశామని వివరించారు. అర్హులైన అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పాసు పుస్తకం వంటి ధ్రువీకరణ పత్రాలతో ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో లక్షా 50 వేల రూపాయలు, పట్టణాల్లో 2 లక్షల రూపాయల వార్షిక ఆదాయం మించకూడదని ఆయన స్పష్టం చేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు గడువు తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## గ్రామాల్లో బెల్టు షాపులను తక్షణమే మూసివేయాలి

~పెద్దపల్లి, ప్రభాతవార్త:

గ్రామాల్లో బెల్టు షాపులను తక్షణమే మూసివేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో పరిపాలనా అధికారి (ఏఓ) బండి ప్రకాష్‌కు ఫిర్యాదు చేశారు. కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి మండలాల్లోని కిరాణ షాపుల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారని, దీనివల్ల యువత మద్యానికి బానిసలై చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని 23 గ్రామాలు, పెద్దపల్లి మండలంలోని 30 గ్రామాల్లో బెల్టు షాపులు ఏరులై పారుతున్నాయని పేర్కొన్నారు. మద్యం దుకాణాల యజమానులు బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. మద్యం మత్తులో యువత దొంగతనాలు, దోపిడీలకు పాల్పడుతున్నారని, కూలీ డబ్బులన్నీ తాగుడికే వెచ్చిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల మైదానాల్లో సైతం మద్యం సేవించి బాటిళ్లు పారేస్తున్నారని, జిల్లా కలెక్టర్ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల అధ్యాపక బృందం డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో ఏఓ బండి ప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా రీయింబర్స్మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో బోధన, బోధనేతర సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేక ప్రైవేటు కళాశాలల్లో పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, యాజమాన్యాలకు నిధులు అందకపోవడంతో తమకు సకాలంలో వేతనాలు రావడం లేదని పేర్కొన్నారు. తమ పిల్లల పాఠశాల ఫీజులు కూడా కట్టలేని దుస్థితిలో ఉన్నామని, ఇదే పరిస్థితి కొనసాగితే అధ్యాపకులు ఉద్యోగాలకు రాజీనామా చేయాల్సిన పరిస్థితి వస్తుందని వాపోయారు. ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించి, అధ్యాపక కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, పాలనాధికారి బి. ప్రకాష్ కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన గెల్లు కేతమ్మ వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (పీడీ డీఆర్డిఓ)కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని గంగయ్య సూచించారు. అంతర్గం గ్రామానికి చెందిన కొంకటి స్వరూప ప్రభుత్వ పాఠశాల యూనిఫాం కుట్టించే టెండర్ కోరుతూ దరఖాస్తు చేయగా, జిల్లా విద్యా శాఖ అధికారిని పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన తాండ్ర సుమన్ అనుమతి లేని ఫంక్షన్ హాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరగా, జిల్లా పంచాయతీ అధికారికి నివేదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ముత్తారం ప్రీప్రైమరీ పాఠశాల మరమ్మత్తులో అనాలోచిత నిర్ణయం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం ప్రీప్రైమరీ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉన్నప్పటికీ, సరైన సర్వే చేయకుండానే అనాలోచితంగా 10 లక్షల రూపాయల నిధులను మరమ్మత్తుల కోసం కేటాయించారని రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగిలి కిరణ్ ఆరోపణ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, ఇది ప్రజాధనాన్ని వృధా చేయడమేనని ఆరోపించారు. ఇప్పటికే ప్రమాదకరంగా ఉన్న ఈ భవనానికి మరమ్మత్తులు చేయడం వల్ల విద్యార్థుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. సంబంధిత అధికారులు కొందరు నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నాణ్యత లేని మరమ్మత్తు పనులను ఆపి, విద్యార్థుల భద్రత కోసం కొత్త భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం...

. ప్రతి పండుగను అధికారికంగా జరిపిన కేసీఆర్

ఇఫ్తార్ విందులో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట



రామగిరి ప్రభాతవార్త

మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందని, రంజాన్ పండుగ వస్తే వరుసలతో పిలుచుకునే సంస్కృతి ఉందని, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని జామ మజీద్ లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ జాఫర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా ఇక్కడ జీవిస్తామని గొప్పగా ఆలోచన చేసిన కేసీఆర్ హిందు, ముస్లిం, క్రిస్టియన్ పండుగలను అధికారికంగా నిర్వహించి గొప్ప సందేశం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రతి పండుగకు కానుకలు అందజేసి పండుగలను ఘనంగా నిర్వహించారన్నారు. అయితే ఒక్క క్షణం మన ఆలోచన మారిపోవడం వల్ల అనేక అనర్థాలు చూస్తున్నామని, తెలంగాణ రాష్ట్రం గొప్పగా ఉండాలంటే పండుగలను గొప్పగా జరుపుకోవాలంటే ప్రభుత్వ సహకారం అవసరమని ఈ ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మతకలహాలు వస్తాయని, హైదరబాద్ అల్లకల్లోలం అవుతుందని, నక్సలిజం పెరుగుతుందని తెలంగాణాను అడ్డుకున్నారని, కానీ అడ్డుకునోళ్లే నివ్వేరపోయేలా పదేళ్లపాటు కేసీఆర్ గొప్పగా పాలన అందించారని ఆయన అన్నారు. కేసీఆర్ ఆలోచన, ఆయన పాలన ఏ విధంగా ఉండేదో ప్రతి ఒక్కరికి ఈనాడు అర్థం అయిందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందని, ముస్లిం సోదరీసోదరులకు రంజాన్ శుభాకాంక్షలను ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల టిఆర్ఎస్ అధ్యక్షులు శెంకేషి రవీందర్, ఏఎంసీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రైతుబంధు నాయకులు మేదరవేనా కుమార్ యాదవ్, నాగేల్లి సాంబయ్య, కాపురవేన భాస్కర్, అల్లం తిరుపతి, దామెర శ్రీనివాస్, బొంకూరి పోశం, బూరుగు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణపై నేడు అవగాహన సదస్సు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం. చందన ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలల హక్కులు, వారి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ కార్యక్రమంలో వివరించనున్నారని, కావున మహిళలు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్



పెద్దపల్లి, ప్రభాతవార్త:

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దావత్‌ఏఇఫ్తార్ల విందు కార్యక్రమం సోమవారం స్థానిక డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో కనులపండువగా సాగింది. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ వేణు, ఆర్డీవో గంగారం, తహసిల్దార్ రాజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ నూగిల్లా మల్లన్న, నదీమ్, మస్రత్ తదితరులు పాల్గొన్నారు.

## గనుల వద్ద 17న ధర్నాలకు పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం మార్చి 17న సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, విభాగాలు, ఓసిపీల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్‌జీ1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆయన ఆరోపించారు. దీంతో ఏఐటియుసి కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మార్చి 17న సింగరేణి వ్యాప్తంగా గనులు, వివిధ విభాగాలు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల వద్ద ధర్నాలు నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అధికారులకు అందజేయనున్నట్లు చెప్పారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగు శ్రీను కోరారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై బీజేపీ ధ్వజం



జూలపల్లి, ప్రభాతవార్త:

ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మెడలు వంచే కార్యాచరణకు శ్రీకారం చుట్టామని బిజెపి మండల అధ్యక్షులు (ఉప సర్పంచ్) కొప్పుల మహేష్ ధ్వజం ఎత్తారు. ఈ మేరకు సోమవారం జూలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ మాట్లాడుతూ.....అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను విస్మరించిందని, ఏ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్లలో జాప్యం చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, పేదలకు గృహ నిర్మాణం, రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు రైతుబంధు వంటి పథకాలు నేటికీ కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారం, మహిళలకు గృహలక్ష్మి, విద్యార్థినులకు స్కూటీల పంపిణీ వంటి హామీలను గద్దెనెక్కిన తర్వాత ప్రభుత్వం గాలికొదిలేసిందని, దీనివల్ల ప్రజల్లో తీవ్ర నిరాశ నెలకొందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హామీలు నెరవేర్చాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు భూసార రవీందర్ గౌడ్, చొప్పరి నరసయ్య, కూసుకుంట్ల మోహన్ రెడ్డి, వైద్య లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు ఆవుల రాజు, దేవసాని సూర్యనారాయణ, మొహమ్మద్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉద్యోగులకు రిజర్వేషన్ అమలు చేయాలి



గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం ప్రాంతంలో ఎస్సీ ఉద్యోగులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తూ గ్రూప్-ఐలో ఒక శాతం, గ్రూప్-టూలో తొమ్మిది శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను శాఖాపరమైన పదోన్నతి కమిటీ ద్వారా వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు సంఘం నాయకులు రామగుండం ప్రాంతాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ ఉపకులాలను గ్రూప్-ఐ, గ్రూప్-టూ, గ్రూప్-త్రీగా వర్గీకరించి 6 ఏప్రిల్ 2025 నుంచి నిలిచిపోయిన అన్ని పదోన్నతులను త్వరితగతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పదోన్నతులు ఆలస్యం కావడంతో ఎస్సీ ఉద్యోగులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో చొప్పదండి దుర్గాప్రసాద్, శనిగరపు అశోక్, గడ్డం శంకర్, కొమ్ము రాకేష్, అరేపల్లి దొరబాబు, శివాల నివాస్ తదితర విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్న బొంపల్లి గ్రామస్తులు



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న మట్టి మాఫియాను గ్రామస్తులు అడ్డుకున్నారు. సోమవారం గ్రామంలోని గుట్ట నుంచి జెసిబితో మట్టిని తవ్వుతూ, పశువులు, బాటసారులకు ఉపయోగపడే దారిని ధ్వంసం చేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మట్టి తరలింపును గమనించిన గ్రామస్తులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, అక్రమ రవాణాను అడ్డుకున్నారు. నిత్యం ప్రజలు రాకపోకలు సాగించే దారిని దెబ్బతీస్తూ మట్టిని తరలించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పర్యావరణానికి, ప్రజా అవసరాలకు విఘాతం కలిగిస్తున్న ఈ అక్రమ మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఎస్సీ యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ముత్తారం, ప్రభాతవార్త:

ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకులు ప్రభుత్వం కల్పిస్తున్న స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సురేష్ కోరారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో వార్షిక ప్రణాళిక 202526 కింద దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా ఎలక్ట్రిక్ టూ వీలర్లు, త్రీ వీలర్లు మరియు సోలార్ పంపు సెట్లను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తుందని, అర్హులైన అభ్యర్థులు మార్చి 17 నుండి 24, 2026 లోపు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుకు అవసరమైన ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కులఆదాయ ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుండి 50 ఏళ్ల వరకు, వ్యవసాయ పథకాలకు 21 నుండి 60 ఏళ్ల లోపు వయస్సు గల వారు అర్హులని స్పష్టం చేశారు. మండలంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వదులుకోకుండా, నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సురేష్ విజ్ఞప్తి చేశారు.

# పెంచిన గ్యాస్,పెట్రోల్ ధరలను కేంద్రం నియంత్రించాలి

కొండమల్లేపల్లి, మార్చి16, ప్రభాతవార్త:

పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను కేంద్రం నియంత్రించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వైఫల్యంతోనే దేశంలో చమురు సంక్షోభం నెలకొందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి విమర్శించారు. సోమవారం గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని, చమురు సంక్షోభాన్ని నివారించాలని, యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నేడు నెలకొన్న సంక్షోభం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దూరదృష్టి లేని విధానాలు, తప్పుడు ప్రాధాన్యతల ప్రత్యక్ష ఫలితం అన్నారు. ప్రభుత్వం భారతదేశ ఇంధన భద్రత, సరఫరాపై వాటి ప్రభావాన్ని అంచనా వేయడంలో విఫలమైందన్నారు. వినియోగదారులను రక్షించడానికి బదులుగా, ఆ భారాన్ని పూర్తిగా ప్రజలపై పడేలా చేసిందని, ఎల్పీజీ ధరల పెరుగుదలను లక్షలాది మంది సాధారణ కుటుంబాలను ఇబ్బందుల్లోకి నెట్టి పెరుగుతున్న సరఫరా కొరతను భారత కమ్యూనిస్ట్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. గృహ సిలిండర్లపై రూ. 60, వాణిజ్య సిలిండర్లపై రూ. 115 పెరుగుదలతోపాటు అనేక ప్రాంతాలలో లభ్యత లేకపోవడంతో, వంట గ్యాస్ పొందడానికి ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్లపై ఆధారపడిన చిన్న తినుబండారాలు, టీ స్టాళ్లు, ధాబాలు, రెస్టారెంట్లపై కూడా దీని ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధం వల్ల ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరుగుతుందని దేశాల మధ్య అంతరాలు పెరుగుతాయని అన్నారు. ప్రపంచం శాంతి యుతంగా ఉండాలని, యుద్ధాలు వద్దని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల వలన పేద మధ్యతరగతి వర్గాల ప్రజల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మార్వో గారికి మెమోరాండం అందించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర రెడ్డి, సహాయ కార్యదర్శి పెరికేటి శేఖరాచారి, పట్టణ కార్యదర్శి సోమ్లా నాయక్, మండల నాయకులు పన్నల శ్రీనివాస్, కొల్ల చరణ్‌రెడ్డి, వీరస్వామి, ధర్మయ్య, వెంకటయ్య, యాదయ్య, నగేష్, మధు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సోమ్లా నాయక్, ఎఐటియుసి మండల కార్యదర్శి ఆకులపల్లి వెంకటయ్య, శంకర్, వాఢీ రాం, శ్రీను మోతిలాల్, పాల్గొన్నారు.




# సిపిఐ నల్ల బ్యాడ్జీలతో నిరసన

నాంపల్లి, మార్చి16, ప్రభాతవార్త:

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం, బిజెపి ప్రభుత్వ విధానాలవల్ల పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను వ్యతిరేకిస్తూ సోమవారం నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐపార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. అంజయ్యచారి పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెరిగిన గ్యాస్ ధరలు, తగ్గిన గ్యాస్ సరఫరాతో ప్రజలు సతమతమవుతున్నారని, ఇందుకు మోదీ సర్కార్ విధాన వైఫల్యాలే కారణమని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డిజిల్, గ్యాస్ కొరత తీవ్రమైందని, బ్యారెల్ ధర రూ. 100 దాటిందని, ఫలితంగా భారతదేశంలో గృహ అవసరాల గ్యాస్ ధరలు 60కి పెరిగాయన్నారు. మన దేశంలో పెట్రోలు గ్యాస్ ధరలకు కొరతలేదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలు అబద్ధమని బయట పరిస్థితి చూస్తే తేలిపోతుందన్నారు. గ్యాస్ సరఫరా తగ్గిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హోటల్లు మూతపడ్డాయని, దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోవడం కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా యుద్ధోన్మాదం నశించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, గిరి స్వామి, బుషిపాక యాదయ్య ఉప సర్పంచ్ కానుగుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది రోజు షడ్రుచుల ప్రసాద నివేదన చేయాలి

కొండమల్లేపల్లి, మార్చి16, ప్రభాతవార్త:

మార్చి 19న రాబోవు యుగాది పండుగను పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరస్వామివారు రచించిన 100 ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను, త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలను త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నల్గొండ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం కొండమల్లేపల్లె మండలంలోని చిన్నఅడిశెర్లపల్లె గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే యుగాదిపండుగ గొప్పతనంను శాస్త్రబద్ధంగా వివరించారు. భారత దేశంలో 6 ఋతువులు చాలా గొప్పగా ఉండేలా దేవుడు సృష్టించాడని. ఈ సకల చరా అచర ప్రకృతి లను సృష్టించిన ఆ దేవుడిపై భక్తి కలిగి ఉగాది రోజున సృష్టికర్త అయిన పరమాత్మను కృతజ్ఞతతో ప్రార్థించి గుర్తు చేసుకోవాలి అని అన్నారు. యుగాది ఉగాది అంటే యుగానికి ఆది అని, దేవుని చేత ఆదివారం ఈ సృష్టి ఏర్పడింది కాబట్టి మొట్టమొదటి పండుగ యుగాది అని తెలిపారు. పూర్వం ఉగాదిరోజు ఆరు గుణాలకు ప్రతీకగా షడ్రుచుల ప్రసాదంను తయారుచేసి దైవం ముందర ఉంచి మాలోని గుణాల మాయను తీసివేసి మోక్షానికి దగ్గర చేయమని ప్రార్థించేవారని, అనంతరం భక్తితో ఉగాది ప్రసాదం ను స్వీకరించేవారని తెలిపారు. యుగాది ప్రసాదం రాను రాను యుగాది పచ్చడి గా మారిందని ప్రసాదం అని పిలవడం పద్దతిగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నల్గొండ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పగిడిమర్రి వెంకటేశం, మేకల శ్రీనివాసులు, చంద్రమోళి, రంగారెడ్డి, చక్రధర్, వెంకటమ్మ, కవిత, పార్వతమ్మ పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు సోదరి సుదా మోహన్ రావు ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. సోమవారం హన్మకొండలోని వారి నివాసంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం పరామర్శించారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మంత్రి వెంట పలువురు నాయకులున్నారు.

## బాధితుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన పలువురు బాధితుల కుటుంబాలను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. గుండెపోటుతో మృతి చెందిన మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య, తెలంగాణ ఉద్యమ నాయకుడు తూటి లక్ష్మణ్, కేతిరి లక్ష్మి కుటుంబాలను మంత్రి కలిశారు. ముందుగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి... అనంతరం మంత్రి శ్రీధర్ బాబు కేసనపల్లి గ్రామంలో బక్కతట్ల కుమార్ యాదవ్ కుమార్తె వివాహ వేడుకలోనూ, ముత్తారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదాటి సంపత్ రావు కుమార్తె వివాహ వేడుకలోనూ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మండలంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూటి రఫీ, నూనెటి కృష్ణ యాదవ్, డాక్టర్ శంకర్, డా. చారి, కోల విజయ్, గాదం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల స్వయం ఉపాధికి మార్చి 24న దరఖాస్తు.

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని షెడ్యూలు కులాలకు చెందిన నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి పథకాల కోసం 24 మార్చి 2026 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కిషన్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని షెడ్యూలు కులాలకు సంబంధించిన నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాల కోసం 17 మార్చి నుండి 24 మార్చి 2026 చివరి తేదీన దరఖాస్తు చేసుకోవాలని. రవాణా రంగానికి. 1)ఎలక్ట్రికల్ టూవీలర్ 2)ఎలక్ట్రికల్ త్రీ వీలర్. వ్యవసాయ రంగానికి. 1) సోలార్ యూనివర్స్ పంపు కంట్రోలర్ మరియు వ్యవసాయ రంగా విభాగం. దరఖాస్తు ఫారంతో జతపరచవలసినవి ఆధార్ కార్డు, రేషన్ కార్డు కులం, ఆదాయం సర్టిఫికెట్లు, వయసు వ్యవసాయేతర పథకముకు 21 నుండి 50 సంవత్సరాలు, వ్యవసాయ పథకం కు 21 నుండి 60సంవత్సరాలు, శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు, పట్టాదారు పాసు బుక్కు, సదరన్ సర్టిఫికెట్, పాస్ ఫోటో సైజ్ ఫోటో సర్టిఫికెట్లు జిరాక్స్ తో జతపరిచి మార్చి 24న ఆన్లైన్లో అప్లై చేయాలని ఎంపీడీవో అనిల్ రెడ్డి తెలిపారు